నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | ఏప్రిల్ 03, 2025 | www.navatelangana.com

ఎంపీ రఘువీరారెడ్డి... ఉన్నట్టా..! లేనట్టా..!

- అధికారిక కార్యక్రమాలకు దూరం..
- ప్రోటోకాల్‌లో అధికారులు సైతం మర్చిపోతున్న వైనం



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

దక్షిణ భారతదేశంలోని అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలుపొందిన నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీరారెడ్డి సంవత్సర కాలంలో ఒకటి రెండు సమావేశాలు మినహా అధికారిక కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు గత ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ నియోజకవర్గం నుంచి అత్యధికంగా మెజార్టీ సాధించి గెలుపొందారు. నల్లగొండ నియోజకవర్గంలో ఉన్న ఓటర్లు దేశంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పిస్తూ ప్రత్యేకతను చాటుకున్నారు. ఇదిలా ఉంటే ఎంపీ రఘువీరారెడ్డి మాత్రం ముఖ్యమంత్రి సభలకు, ఇప్పటికి జరిగిన దిశ ఉమ్మడి జిల్లా సమావేశాలకు మాత్రమే హాజరయ్యారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇప్పటికీ ఆయన క్యాంప్ కార్యాలయం కూడా ప్రారంభించిన దాఖలాలు లేవు. తన నియోజకవర్గ నుంచి మంజూరైన నిధులు సైతం జిల్లా కేంద్రంలో కేటాయించిన పరిస్థితి కూడా లేదు.

అధికారిక కార్యక్రమాలకు దూరం..

ఇటీవల జిల్లా కేంద్రంలో రాష్ట్రంలోనే మొట్టమొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రోడ్డు భవనాలు సినిమా ఫోటో



గ్రఫీ శాఖ మంత్రి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన కార్యక్రమంలో గాని ఈ మధ్య కాలం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో గాని ఎంపీ రఘువీరారెడ్డి దూరంగా ఉంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమంలో, నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో కూడా అధికారికంగా పాల్గొన్న దాఖలాలు లేవని ఓటర్లు గుసగుసలాడుకుంటున్నారు.

ప్రొటోకాల్ లో అధికారులు సైతం మర్చిపోతున్న వైనం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాల్లో అధికారిక కార్యక్రమాల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీ లలో ప్రొటో కాల్ ప్రకారం మంత్రులతోపాటు నల్లగొండ ఎంపీ ఫోటో సైతం పెట్టాల్సి ఉంటుంది. కానీ ఎంపీ రఘువీరారెడ్డి అధికార కార్యక్రమంలో పాల్గొనకపోవడంతో అధికారులు సైతం ఎంపీ ఫోటో ప్రొటోకాల్ ప్రకారం పెట్టడం లేదు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర రోడ్డు భవనాలు ఫొటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లా కనగల్ మండల పరిధిలోని జి ఎడవల్లి గ్రామంలో ప్రారంభించిన కార్యక్రమంలో అధికారులు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీ ఫోటోను ముద్రించలేదు. ఎంపీగా రఘువీరారెడ్డి అధికారిక కార్యక్రమాల్లో దూరంగా ఉంటున్నారని ఏర్పాటు చేయలేదా? అధికారుల నిర్లక్ష్యం వల్ల మర్చిపోయారా అనే అంశం ఆ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరూ అనుకుంటుండడంతో చర్చనీయాంశంగా మారింది. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. కాబట్టి అధికారులు సైతం ఎంపీ ఉన్న విషయాన్ని మర్చిపోయారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.



పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ అమలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా చౌకధర దుకాణాలలో తూకం సరిగా ఉండేలా చూడాలని చెప్పారు. మండలంలో ఖాళీగా ఉన్న అన్ని చౌక ధర దుకాణాల ఖాళీలను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ను ఆదేశించారు . రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని , కొత్త రేషన్ కార్డులకు మీ -సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని, రేషన్ కార్డులో పేర్లను సైతం మీ- సేవ కేంద్రాలద్వారా చేర్చుకోవచ్చని చెప్పారు. రైతులు సన్నధాన్యాన్ని ఎక్కువగా పండించాలన్నారు. దర్తి ఆబా యోజన కింద గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని, తిరుమలగిరి సాగర్లోని గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.నిరుద్యోగులైన ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనార్టీ ,ఈబిసి, ఓబీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం కింద 4 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఆదాయ,కుల ధ్రువపత్రాలకు దరఖాస్తులు వస్తే 48 గంటల్లో ఇవ్వాలని తహసిల్దార్లను ఆదేశించారు .శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సన్న బియ్యం పథకం చారిత్రక కార్యక్రమాన్ని అన్నారు. పేదవారు సైతం సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు.. అంతకు ముందు జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తహసీల్దార్ కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్ట్, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు ,వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు, తదితర అంశాలపై సమీక్షించారు. కార్యక్రమం లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, పిడి రాజ్ కుమార్, తిరుమలగిరి సాగర్ స్పెషలాఫీసర్, ఏపీడి శారద, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, స్థానిక తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపిడిఓ మల్లీశర్ , మాజీ ఎంపిపి అంగోత్ భగవాన్ మార్కెట్ డైరెక్టర్ పాండు నాయక్ నాయక్ ,నాయకులు సాగర్ రెడ్డి ,శాగం రాఘవ రెడ్డి ,మెరావత్ మునినాయక్ పాల్గొన్నారు.

నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టు రట్టు



నవతెలంగాణ - నాంపల్లి

టాస్క్ ఫోర్స్, ఎస్ఓటి పోలీసులు నాంపల్లి మండలంలో గుట్టుచప్పుడు కాకుండా తయారు చేస్తున్న నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టును రట్టు చేశారు. చండూరు మండల కేంద్రానికి చెందిన రమేష్ నాంపల్లి మండలంలోని గానుగుపల్లి రెవెన్యూ శివారులో తనకున్న రెండు ఎకరాల భూమిలో కోళ్ల ఫామ్ నిర్మించి కొంత భూమిలో కొబ్బరి తోట పెట్టి ఆ తోటలో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసుల మంగళవారం తనిఖీ నిర్వహించారు. పోలీసుల తనిఖీ సమయంలో కొబ్బరి తోటలో సుమారు 1500 లీటర్లు స్పిరిట్ గా అనుమానిస్తున్న రసాయనం నిండి ఉన్న డ్రమ్ములు భూమిలో గుంత తీసి పెట్టినవి బయటపడినాయి. ఈ నకిలీ మద్యం తయారీని కనగల్ మండలం గడ్డం వారి ఎడవల్లి గ్రామానికి చెందిన భార్గవ్, నాంపల్లి మండలానికి చెందిన మరో ఇద్దరితో కలిసి రమేష్ తన వ్యవసాయ క్షేత్రంలో కొన్ని సంవత్సరాలుగా నకిలీ మద్యం తయారు చేసి బెల్ట్ షాపులు, వారికి తెలిసిన వైన్స్ ల ద్వారా అమ్మకాలు జరిపి సొమ్ము తీసుకున్నట్లుగా సమాచారం తెలుస్తుంది. ఇంత పెద్ద ఎత్తున నకిలీ మద్యం తయారీ చేస్తుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు ఏం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ నకిలీ మద్యం తయారీలో నాంపల్లి, చండూరు మండలాలకు చెందిన కొందరు రాజకీయ నాయకుల హస్తం ఉండి ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు జరిపే విచారణలోనే నకిలీ మద్యం తయారీకి సంబంధించిన అసలైన సూత్రధారులు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంపై ఇంకా పూర్తి సమాచారం పోలీసులు తెలియజేయాల్సి ఉన్నది.



దేవరకొండ డీఎల్పీఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-మర్రిగూడ

దేవరకొండ డీఎస్పీఓ శంకర్ నాయక్ బుధవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలోని సే గ్రిగేషన్ షెడ్డుల ఉపయోగం,సౌకర్యాలను నర్సరీ పెంపకం,నిర్వహణ అదేవిధంగా గ్రామపంచాయతీ రికార్డ్స్ లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా సంబంధిత అధికారులకు,సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు సమయపాలన పాటించాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మున్నయ్య,ఎంపీఓ రవికుమార్,ఇన్చార్జి ఏపీఓ వివేక్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ : ఎంపీడీఓ

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 14 వరకు రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు బుధవారం ఎంపీడీవో మున్నయ్య తెలిపారు.ఆసక్తి గలవారు తమ దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వవలసిందిగా కోరారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి



- అక్రమ కేసులు ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) నిరసన

నవ తెలంగాణా -క్లాక్ టవర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల మీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ జిల్లాకేంద్రంలోని సుభాష్ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్ల కార్డులు ,నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకుని అమ్మకానికి పెట్టిందన్నారు. ప్రశ్నించిన విద్యార్థులను అరెస్టు చేసిందన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ సీపీఐ(ఎం) యూనివర్సిటీ గేటు దగ్గర ధర్నాకు పిలుపునివ్వగా అర్ధరాత్రి సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేసిందన్నారు.400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించి అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణం విడుదల చేయాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలపరాజు సైదులు, పట్టణ, మండల కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి, పోలే సత్యనారాయణ, గాదె నరసింహ, బొల్లు రవీందర్, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ, సలివొజు సైదాచారి, కందుల అశోక్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కడతాల భూపాల్, బాణాల పరిపూర్ణ చారి, ఆంజనేయులు, పల్లె నగేష్ , కునుకుంట్ల ఉమారాణి ,ఆవుల గిరి, శివ జనార్ధన్ సర్వయ్య పాల్గొన్నారు.

నల్లగొండ :హైదరాబాద్ గచ్చిబౌలి లోని సెంట్రల్ యూనివర్సిటీ భూమిని ప్రైవేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ యోచన విరమించుకోవాలని సీపీఐ(ఎం)



జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల పట్టణకేంద్రంలో భువనగిరి రోడ్డు పై రాస్తారోకో, నల్ల జెండాల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 ఎకరాల యూనివర్సిటీ ప్రభుత్వ భూములను కారుచౌకగా అక్రమ పద్ధతుల్లో కొళ్ళగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడా పారిశ్రామిక సంస్థల అధిపతులకు అప్పజెప్పడాన్ని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్,జిట్ట సరోజ లు మాట్లాడుతూ ఆందోళనలు చేసే యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ అరెస్టు లు, కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.రాస్తారోకో సందర్భంగా పోలీసులు, నాయకుల మధ్య తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కత్తుల లింగస్వామి,అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,యాదయ్య, మెట్టు నర్సింహా,అక్కెనపల్లి నాగయ్య,నెలికంటి నర్సింహా, కోనేటి రాములు, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, పంది నరేష్,మాదరబోయిన వెంకన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు అర్జున్, మహేష్, గట్టయ్య, కడగంచి అండాలు, బొడ్డు బాబురావు పాల్గొన్నారు.

మునుగోడు: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ బడా పెట్టుబడిదారులకు ధారా దత్తం చేయాలనేటటువంటి ఆలోచనను ఉపసంహరించుకోవాలని అని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన




మాట్లాడుతూ ఇటీవల ఆ భూములలో అకస్మాత్తుగా బుల్డోజర్లు తో చదును చేస్తున్న సమయంలో విద్యార్థులు అడ్డుకోవడంతో, విద్యార్థులపై పాశవికంగా పోలీసుల దాడి చేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, నాయకులు వెంకటేష్, కట్ట వెంకన్న, నితిన్, బొందు శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ :హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి వేలాన్ని నిరసిస్తున్న విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండిస్తూ బుధవారం నకిరేకల్ లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమి వేలం వేయడాన్ని ఖండించారు. వేలాన్ని నిరసించిన విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయించడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు ఒంటెపాక కృష్ణ, పన్నాల శశికళ, గురుజ స్వరూప, బాలస్వామి, ఒంటెపాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం మండలంలో..

హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల అమ్మకానికి తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శాలిగౌరారం మండల కేంద్రంలో నల్ల



బ్యానర్ తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చలకాని మల్లయ్య మాట్లాడారు. యూనివర్సిటీ భూముల అమ్మక నిర్ణయాన్ని విరమించుకోవాలని పోరాడుతున్న విద్యార్థి సంఘం, సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించారు. ప్రభుత్వం నియంత పోకడలు మాని ఆ భూములను యూనివర్సిటీ అభివృద్ధికి కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మక్క బుచ్చిరాములు, కల్లూరి లింగయ్య, తేలుకుంట్ల జగన్, సైదుల శ్రీను, గుండ్లపల్లి వెంకన్న, సిరిపంగి రాములు, డెంకెల లింగయ్య, బల్లెం వెంకన్న, శ్రీశైలం, షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

నిడమనూరు : హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం



వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రం లో ఆ పార్టీ ఆధ్వర్యంలో కండ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అక్రమంగా అమ్మకానికి పెట్టిందని వారన్నారు. దొంగచాటుగా రాత్రికి రాత్రి జేసీబీ లతో అటవీ సంపద ను నాశనం చేస్తున్నారని అన్నారు. హైదరాబాద్ నగరానికి ఆక్సిజన్ అందించే అటవీ సంపద ను, అక్కడ ఉన్న వన్యప్రాణులను కాపాడాలి అన్నారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, మలికంటి చంద్రశేఖర్, ఆకారం నరేష్,కుంచెం శేఖర్, వింజమూరు శివ, తోటపల్లి బాల నారాయణ, ముత్యాల కేశవులు, పుల్లయ్య,శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, లింగయ్య, మధు పాల్గొన్నారు.

కేతపల్లి : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు అని సీపీఐ(ఎం) జిల్లా



కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. బుధవారం కేతేపల్లి మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్నటువంటి కమ్యూనిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాని ఖండించారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు అని గత ప్రభుత్వ విధానాలనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తుంది అని, ప్రజాగ్రహానికి గురి కాక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మరయ్య ,నాయకులు జడ వెంకన్న జటంగి బిక్షం ,అంజయ్య వెంకన్న దుర్గయ్య పాల్గొన్నారు.

నార్కట్ పల్లి : హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల



భూములను రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియచేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల కిందట ఆ భూమిని సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూమి మీద కన్నేసి సెంట్రల్ యూనివర్సిటీ 400ఎకరాల భూమిని అక్రమంగా ప్రవేట్ కంపెనీలకు అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, అర్థం శ్రీను, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆమనగంటి గోపి,డివైఎఫ్ఐ నాయకులు ఆమనగంటి వేణు, మహమూద్,మేడి ఉపేందర్, బోడ శ్రీను, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీకి యాదవ సంఘానికి సంబంధం లేదు

నవ తెలంగాణ- నకిరేకల్



ఇటీవల యాదవ సంఘానికి ప్రకటించిన నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక యాదవ సంఘానికి ఎటువంటి సంబంధం లేదని ఆ సంఘం సభ్యులు ఏసబోయిన వెంకటేశం, ఏర్పుల రేణుక, కే. నరసింహ ప్రకటించారు. బుధవారం జరిగిన యాదవ సంఘం సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. గత నెల 23న యాదవ సంఘం సభ్యులకు తాత్కాలిక కమిటీ ఏర్పాటని సభ్యులను నమ్మించి కమిటీని ఎన్నుకొని రిజిస్ట్రేషన్ కు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఆ కమిటీకి యాదవ సంఘానికి ఎలాంటి సంబంధం లేదని, ఆ కమిటీని రద్దు చేస్తున్నట్లు సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఓటింగ్ ద్వారానే నూతన కమిటీని ఎన్నుకుంటామని వారు ప్రకటించారు. ఈ సమావేశంలో యాదవ సంఘం సభ్యులు ఏశ బోయిన సైదులు, వంగూరి సైదులు, కదిరే సైదులు, ముత్యాల అంజయ్య, జక్కలి నగేష్, ఏర్పుల లింగయ్య, ఏసబోయిన కిరణ్, యాదగిరి, లింగయ్య పాల్గొన్నారు.

పల్లె రవికుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-మర్రిగూడ



రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్ కు బుధవారం మండలానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడ మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, బైరు శేఖర్,శ్రీధర్ గౌడ్,రావుల నరసింహ, రావుల వెంకటేష్, నహీం, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీసీల పోరు గర్జనలో మిర్యాలగూడ నాయకులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీసీల రిజర్వేషన్ల సాధన కోసం బుధవారం న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడకు చెందిన బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనగణనలో కుల గణన చేపట్టాలని ,తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో ,విద్యా,ఉద్యోగ రంగాల్లో 42 శాతం పెంచుతూ చట్టం చేశారని ఈ 42 శాతాన్ని పార్లమెంట్ లో చట్టం చేసి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ఎర్రబెల్లి దుర్గయ్య గుండెబోయిన నాగేశ్వ రావు ఎస్సీ నాయుడు చేగోండి మురళి నక్క నాగరాజు యాదగిరి శ్రీను చిలుకూరి రాజేష్ హరితేజ కృష్ణ తాడూరి సైదులు తదితరులు పాల్గొన్నారు

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



గుర్రంపోడ్ మండలం, వద్దిరెడ్డి గూడెం గ్రామ బీఆర్ఎస్ నాయకులు వదిరెడ్డి రవీందర్ రెడ్డి ఇటీవల మృతిచెందాడు. బుధవారం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ అధ్యక్షులు నాగులవంచ తిరుపతి రావు,నాయకులు మేకల వెంకట్ రెడ్డి, కాటేపల్లి రాములు, నగేష్, వెంకన్న, సురేందర్, వెలుగు శంకర్, దోతి గణేష్, బాలరాజు, చంటి, లింగయ్య, గిరి, మహేందర్, సిరాజ్, గిరి, బాషా, రామారావు, నాగేశ్వర్ రావు, చంద్రయ్య, జహీర్, సైదిరెడ్డి, సైదులు, నరేష్, కర్ణాకర్, వెంకన్న, నాగరాజు ఉన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారికి ఆర్థిక సాయం

నవ తెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ సభ్యులు లయన్ కాకి వెంకట రెడ్డి జన్మదినం సందర్భంగా సుందరయ్య కాలనీ కి చెందిన కటారి నరసింహ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోగా.. మృతునికి ఒక కుమార్తె కలదు. పరిస్థితులను చూసిన లయన్స్ క్లబ్ సభ్యులు దాత కాకి వెంకట రెడ్డి రూ.5016, లయన్ పద్మారెడ్డి రూ.2000, లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ రూ.1000, మరియు కాసర్ల జహెంద్ర సింహారెడ్డి జన్మదిన సందర్భంగా రూ.2000, మొత్తం రూ.10,016 పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి దాతృత్వాన్ని చాటారు. ఈ ఈ సందర్భంగా మాజీ లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ సమాజ సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోలో లయన్ క్లబ్ సభ్యులు అధ్యక్షుడు లయన్ సోమేష్, కార్యదర్శి లయన్ గణేష్, కోశాధికారి లయన్ రమేష్,లయన్ రామచంద్రన్ గౌడ్, పద్మారెడ్డి, కాకి వెంకటరెడ్డి, సుందర్, బుక్కశ్రీను, అయిత శ్రీను, గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 7వరకు నీటి సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి నుండి సరఫరా అయ్యే తాగునీరు ఇంటెక్ వెల్‌కు కొత్త మోటర్ బిగిస్తున్నందున, నేటి నుండి ఈనెల ఏడు వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మిషన్ భగీరథ అధికారులు బుధవారం తెలిపారు. పంపింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి కొత్తగా 175 హెచ్ సామర్థ్యం గల పంపులు బిగించే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున, 12.5 ఎంఎల్‌డి మట్టపల్లి నీటి శుద్ధి కేంద్రం పరిధిలోని మఠంపల్లి (40), హుజూర్నగర్ (7), పాలకీడు (15), గరిడేపల్లీ (11), మెల్లచేరువు (2) మొత్తం 75 గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరా నాలుగు రోజులు నిలిపియడం జరుగుతుందన్నారు. ఏడో తేదీ ఉదయం నుండి పునరుద్ధరించబడుతుంద వెల్లడించారు. అప్పటివరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాళ్లని సూచించారు.

ఒక్క రోజులోనే ఒడిసిన సన్నబియ్యం

- 70 శాతమే రేషన్ షాపులకు బియ్యం
- ఉసూరుమన్న లబ్దిదారులు

నవతెలంగాణ-మునగాల

ఒక్కరోజులోనే రేషన్ డీలర్ల వద్ద రేషన్ బియ్యం ఒడిసి పోయాయి. సన్న బియ్యం పంపిణీ జరిగిన సాయంత్రానికే అనేక మంది డీలర్ల వద్ద స్టాక్ అయిపోవటంతో లబ్దిదారులు ఉసూరుమన్నారు.మండలంలోని డీలర్లు ఈ నెల గోదాము నుంచి70శాతం వరకే బియ్యాల ను తెచ్చుకున్నట్లు సమాచారం. మొత్తం బియ్యాన్ని తమ వద్ద స్టా క్ చేసుకునే అవకాశం లేక తేలేక పోయామని డీలర్లు అంటున్నారు ఒకటి రెండు రోజుల్లో మిగిలిన30 శాతం బియ్యం తెచ్చి అందరికీ పంపిణీ చేస్తామని తెలుపుతున్నా రు.ప్రభుత్వం అందించే సన్న రకం బియ్యానికి యమ క్రేజ్ పెరిగింది. బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైన కొద్ది సేపటికే దుకాణాల వద్ద ప్రజలు బారులు తీరారు. బియ్యం అయిపోతున్నాయని ప్రచారం జరగటంతో షాపుల వద్ద జనాలు పోటేత్తటం కనిపించింది. షాపుల వద్ద రద్దీ అధికంగా వుండటంతో కొంత మంది జనాలు తిరిగి ఇంటికి వెళ్ళిపోవటం కూడా క నిపించింది. గతంలో ఒకటి నుంచి 18 వతేదీ వరకు కూడా స్లోగా రే షన్ బియ్యం పంపిణీ జరిగేది.అ యితే అధికారులు బియ్యం పంపిణీ ప్రారంభించిన కొద్ది సేపటికే బియ్యం క్వాలిటీగా వున్నాయని ప్రచారం జరిగింది.దీంతో దుకాణా ల్లో బియ్యం తెచ్చుకు నేందుకు జ నాలు అధిక సంఖ్య లో క్యూ కట్టారు. సాయంత్రానికే అనేక మంది డీలర్ల వద్ద బియ్యం నిల్వలు కాళి అయ్యాయి.



మొత్తం రేషన్ కార్డులు..

మండలంలో 22గ్రామ పంచాయతీల పరధిలో 29 రేషన్ దుకాణాలున్నాయి. మొత్తం13743 రేషన్ కార్డులు వున్నాయి. యిందులో అంత్యోదయ కార్డులు 746 కాగా. 12997తెల్ల రేషన్ కార్డులు వున్నాయి. మొత్తం 37292 యూనిట్లకు గాను ప్రతి నెల 2వేల 393 క్వింటాల 98 కిలోల బియ్యం మం జూరు అవుతున్నాయి.

గ్రామాల్లోని కార్డులు బియ్యం

ప్రతి నెల మండలంలో గ్రామాల వారిగా మంజూరయ్యో బియ్యం వివరాలను పరిశీలిస్తే నేలమర్రి షాపు నెం 1లో 498 కార్డులకు 89 క్వింటాల 48కిలోలు,నేలమర్రి 2లో 469కార్డులకు 79క్వింటాల 16 కి లోల బియ్యం మంజూరు అవుతున్నాయి. ఇంకా తాడువాయిలో 781 కార్డులకు 137క్వింటాల 81 కిలోలు, వెంకట్రాపురంలో 298కార్డులకు 51క్వింటాల 44కిలోలు, మాధవరం1లో 407 కార్డులకు 67 క్వింటాల 67కిలోలు, షాపు నెంబర్ 2లో 223కార్డులకు 37 క్వింటాల 55కిలోలు, రే పాలలో 719 కార్డులకు 121క్విం టాల 37 కిలోలు,సీతానగరంలో 253 కార్డులకు 45క్వింటాలు,జగ న్నాధపురంలో 416కార్డులకు 77 క్వింటాల 91కిలోలు,విజయ రా ఘవాపురం లో 464కార్డులకు 82 క్వింటాల 79కిలోలు,నర్సింహుల గూడెం1లో 447 కార్డులకు 77 క్వింటాల 82 కిలోలు,షాపు నెం 2 లో 562 కార్డులకు 101 క్వింటాల 17కిలో లు,కలకోవలో 807కార్డు లకు 141 క్వింటాల 74కిలోలు, మునగాల షాపు నెంబర్ 1లో 453 కార్డులకు 82క్వింటాల3 కి లోలు,షాపు నెంబర్ 2లో 504 కార్డులకు 85క్వింటాల 85కిలోలు ,షాపు నెం 3లో 395 కార్డులకు 63క్వింటాల 51కిలోలు,షాప్ నెం 4లో 574 కార్డులకు 99క్వింటాల 58 కిలో లు,కృష్ణ నగర్ లో 314 కార్డులకు 54క్వింటాల 55కిలోలు ,గణపవరం లో 493 కార్డులకు 85 క్వింటాల 74కిలోలు,కొక్కిరేణి లో 342 కార్డులకు 56క్వింటాల 63కిలోలు తిమ్మారెడ్డి గూడెంలో 442 కార్డు లకు 75క్వింటాల 88 కిలోలు, బరాఖత్ గూడెం షాపు నెంబర్ 1లో 514కార్డులకు 94 క్వింటాల 3 కిలోలు,షాపు నెం 2 లో 533 కార్డు లకు 98క్వింటాల 85కిలోలు,ఆకుపాముల లో 665 కార్డులకు 114 క్వింటాల 49కిలో లు,కోదండరామాపురంలో 341కా ర్డులకు 59 క్వింటాల 82కిలోలు, నర్సింహాపురం లో 392 కార్డులకు 68 క్వింటా ల 94కిలోలు,ముకుందాపురం1 లో 418కార్డులకు 68 క్వింటాల 53 కిలోలు,షాపు నెంబ ర్ 2లో 448కార్డులకు 73క్వింటా ల 45 కిలోలు,నారాయణగూడెం గ్రామంలో 571కార్డులకు101క్విం టాల 23కిలో బియ్యం మంజూరు అవుతున్నట్లు రెవెన్యూ అధికారు లు తెలిపారు.

కొత్త కార్డుల కోసం ఎదురు చూపులు..

ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేపట్టడంతో ఇంకా అనేక మంది రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2023 డిశంబరులో నిర్వహించిన ప్రజాపాలనలో 2506 మంది ఈ ఏడు జనవరి నెలలో ప్రజాపాలన గ్రామ సభలలో 955మంది. ఇంకాకుల గణన ఇంటింటా సర్వేలో అధికారులకు సుమారుగా మరో వెయ్యి దరఖాస్తు అందినట్లు సమాచారం. గ్రామ గ్రామాన రేషన్ కార్డుల కోసం వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 4వేల మంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు సమాచారం.

అందరికి పంపిణీ చేస్తాం: తహసీల్దారు ఆంజనేయులు

తెల్ల రేషన్ కార్డు కలిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తామని తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు తెలిపారు. బియ్యం నిల్వలు గోదాములో సరిపడా వున్నాయని చెప్పారు. రేషన్ డీలర్లకు 70 శాతం బియ్యమే వచ్చాయని తెలిపారు. వెంటనే బియ్యం తెప్పించే విధంగా చర్యలు తీసుకుం టామని చెప్పారు. బియ్యం రాలేదని ఎరురు ఆందోళన చెందవద్దని సూచించారు.



సర్వాయి పాపన్నని స్ఫూర్తిగా తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సమాజంలోని అన్యాయాలపై ధైర్య సాహసాలతో విరోచితంగా పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ఫొటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న సాహసాలు, మొఘల్ పాలకులతో చేసిన పోరాటాలు, పోరాటం ద్వారా సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఇప్పటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని తెలిపారు. అప్పటి రోజుల్లో రాజ్యం స్థాపించేవారు సమాజం లోని అన్యాయాలను, అణచివేతను తొలగించి, సమాజంలో అందరికి సమన్యాయం చేస్తానని ప్రజలలో నమ్మకం కల్పించేవారని అలాంటి నమ్మకం ప్రజలలో సర్దార్ సర్వాయి పాపన్న కల్పించి రాజ్యంలను స్థాపించి సమ సమాజ స్థాపన కోసం కృషి చేసారని, మొఘల్ రాజైనా ఔరంగజేబ్ కి వ్యతిరేకంగా సర్దార్ సర్వాయి పాపన్న విరోచితంగా పోరాడి ప్రజల మన్ననలు పొందారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ప్రతి ఒక్కరూ 10 మందికి సహాయం చేయాలని సమాజం లోని పేదరికం నిర్మూలించుటకై,సమాజం లో ప్రతి ఒక్కరికి సమానత్వం కల్పించుటకు అలాగే ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించాలని అన్నారు.ప్రస్తుత సమాజం లో పోటీ పడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులకి నైపుణ్యంతో కూడిన విద్యను భోధించి ఉపాధి కల్పించే విధంగా కృషి చేయాలని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ 4 శతబ్దాల క్రితమే మొగులులకి వ్యతిరేకంగా బహుజన సమాజం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న అడుగు జాడల్లో నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు,జిల్లా వెనకబడిన తరగతులు అభివృద్ధి అధికారి శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, లత, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు.

1.24 లక్షల మంది లబ్దిదారులకి సన్నబియ్యం పంపిణి

సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 610 రేషన్ దుకాణాలలో రెండు రోజులలో 1.24 లక్షల మంది లబ్దిదారులకి 2,500 మెట్రిక్ టన్నుల పంపిణి చేయటం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణం లోని రేషన్ షాప్ నెం.14ని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. తదుపరి రేషన్ షాప్‌లో ఉన్న స్టాక్, బియ్యం నాణ్యత అలాగే ఈ పాస్ మిషన్ లో జరుగుతున్న లావాదేవీలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిటి నాగలక్ష్మి, రేషన్ డీలర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఎంపీఓ శ్రీనివాస్‌కు నివాళులు

నవతెలంగాణ-మునగాల

రంజాన్ పండుగ రోజు గుండెపోటుతో మృతి చెందిన మండల పంచాయతీ అధికారి డాక్టర్ దారా శ్రీనివాస్‌కు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఎంపిడిఓ రమేష్ దీన్ దయాల్ పలువురు ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో స్వర్గస్తు లైనందున శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అంతకు ముందు రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఎంపీడీవో లావణ్యకు సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



స్త్రీ శక్తి జాతీయ పురస్కారం అందుకున్న హుజూర్నగర్ ఎంపీడీవో పెండ్రిపోలు లావణ్యను విన్నపం ఒక పోరాటం, స్వచ్ఛంద సంస్థ సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. తన వృత్తిలో భాగంగా ఎంతోమందికి సేవ దృక్పథంతో తన వృత్తిలో సేవలందిస్తూ సేవా కార్యక్రమాలతో కూడా ముందుకు వెళుతూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న. ఎంపీడీవో లావణ్యనీ సీడీపీఓ రాయపూడి వెంకటలక్ష్మి శాలువతో సన్మానించి నారు, ఎంపీడీఓ లావణ్యకీ చీకూరి లీలావతి ప్రశంస పురస్కర పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోమమ్మ సారెడ్డి ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది, ఏపిఒ శైలజ ఏపిఒ, అరుణ సిఎ, నాగమణి కాలేజీ, సాయి లక్ష్మి ఈపీఓ, డీఆర్డీఏ ఆఫీస్ వారు సీసీ పరిమళారాణి, సుజాత, ఉమా పాల్గొని అభినందించారు.

'కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించం'

నవ తెలంగాణ నేరేడుచర్ల

రాష్ట్రంలో ప్రజాపాలన చేపడుతున్న కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించమని వారికి తగిన గుణపాఠం చెబుతామని కాంగ్రెస్ పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు కొనతం వెంకటరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని పేద ప్రజల కడుపు నింపడం కోసం కాంగ్రెస్ పార్టీ సన్నబియ్యం పంపిణీ చేస్తూంటే వాటిలో కూడా బిజేపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. కొంత మంది ఆదారాలు లేకుండా సోషల్ మీడియాల్లో పోస్టులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మాజీ కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు పాండునాయక్, నాయకులు కుంకు శ్రీనివాస్, వల్లంశెట్ల రమేశ్బాబు, పాల్వాయి కృష్ణమూర్తి, మల్లిరెడ్డి, సత్యానారాయణ రెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమల్ల సైదులు, జంగిలి వెంకటేశ్వర్లు, సూరిబాబు, ఇస్తియాక్, కోటేశ్వరరావు, రవి, సైదులు, సతీస్, వినోద్, రవీందర్, శ్రీను, గోపాలకృష్ణ, వెంకటేశ్వర్లు, పుల్లయ్య తదితరులు ఉన్నారు.

ఉత్తమ్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-హుజూర్ నగర్

సన్నబియ్యం ప్రవేశపెట్టిన రాష్ట్ర సివిల్ సప్లై శాఖ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చిత్రపటానికి బుధవారం 22వ వార్డులో లబ్దిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగామున్సిపాలిటీ మాజీ చైర్మన్ గెల్లి అర్చన రవి టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా మాట్లాడారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అమలు కాని పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిదని అన్నారు. ఎక్కడి నుంచైనా రేషన్ తీసుకునే వెసులుబాటు త్వరలో కొత్త రేషన్ కార్డుల మంజూరు 30 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. రేషన్ షాపుల్లో బియ్యంతో పాటు ఇతర నిత్యావసర సరుకుల అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డ్ కౌన్సిలర్ అమరబోయిన సతీష్, సమ్మెట సుబ్బరాజు,పాశం రామరాజు, జింజిరాల సైదులు,ఎర్రంశెట్టి పిచ్చయ్య రామ్మూర్తి, భాస్కర్, యూసుఫ్ , లబ్దిదారులు మమత,సుగుణ, సీతమ్మ,యాదమ్మ,సురేఖ,ఎశమ్మ నాగన్న, సునీత, రాములు, చారి పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను ఈనెల 5, 14 తేదీలలో ఘనంగా నిర్వహించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కె లత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి వేడుకలు నేడు ఉదయం 11:00 గంటలకి,జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.కావున ఇట్టి సమావేశానికి షెడ్యూల్ కులముల, షెడ్యూల్ తెగల, వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు తప్పక హాజరుకావాలని పేర్కొన్నారు.

ప్రజల భద్రతకు పోలీసు ప్రజాభరోసా: ఎస్పీ

నవ తెలంగాణ-సూర్యాపేట



గ్రామాలలో మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రజలకు పోలీసు సేవలను అతి చేరువ చేయడంతో పాటు పౌరులు ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకునేలా చట్టాల గురించి వివరిస్తూ వారి రక్షణ భద్రత కోసం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ప్రతి బుధవారం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దని సూచించారు. గ్రామాల్లో అలజడి వాతావరణం, సమస్యలు సృష్టించే వారిలో మార్పు తీసుకురావడం, సామాజికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని నిర్మూలించడం కోసం, తద్వారా గ్రామాల్లో శాంతియుత వాతావరణం కల్పించి పోలీసు సేవలు అందించడం ఈ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ఉద్దేశం అని వివరించారు. ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా సర్కిల్ పరిధిలో ఒక పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గ్రామాన్ని ఎంచుకొని ఆ గ్రామంలో డీఎస్పి పైస్థాయి అధికారి అందుబాటులో ఉండేలా చూస్తూ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎస్పీ స్థాయిలో ప్రతి వారం ఏదో ఒక గ్రామంలో ఈ కార్యక్రమానికి హాజరవడం జరుగుతుందన్నారు. ఏ వ్యక్తి పైన అయినా ఒకసారి రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్ లాంటిది నమోదైతే జీవితాంతం ఆ మచ్చ అలాగే ఉంటుందన్నారు. మహిళల పట్ల, పిల్లల పట్ల చట్టాలు బలోపేతం చేయబడ్డాయన్నారు. రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలని అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగంతో, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసాల బారిన పడి డబ్బు కోగొట్టుకుంటున్నారని తెలిపారు. చెడు నడవడిక, చెడు ఆలోచ ఉన్నవారిలో మార్పు తేవాలన్నారు. సమస్యలు సృష్టిస్తారు, గొడవలు పాల్పడతారని ఒక వ్యక్తిపై రౌడీ షీటర్, సస్పెక్ట్ షిటర్‌గా పోలీసు రికార్డ్‌లో నమోదైతే జీవితకాలం ముద్ర అలాగే ఉంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అల్లర్లు జరిగిన, ఎన్నికల సమయం వచ్చిన సమస్యలు సృష్టించే వ్యక్తిని ప్రతి సారి బైండోవర్ చేస్తామన్నారు.మహిళలను, పిల్లలను వేదిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్షలు పడేలా పోలీసు దర్యాప్తు ఉంటుందని చెప్పారు.ఉచిత భాహుమతులు, తక్కువ రేటుకు వస్తువులు వస్తాయని, లాటరీ వచ్చినదని తక్కువ వడ్డీ లోన్ లు ఇస్తామని, డబ్బులు కడితే ఉద్యోగం ఇస్తామని, తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభం వస్తుందనీ ఇలాంటివి ఎవరైనా అపరిచితులు ఫోన్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మెసేజ్ ల ద్వారా తెలిపితే నమ్మి అత్యాశకు పోయి సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు.బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టవద్దని, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు.గంజాయి లాంటి మాదకద్రవ్యాలు మన గ్రామంలోకి రానివ్వద్దని, ఎవరైనా డ్రగ్స్ కు అలవాటు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.గ్రామంలో ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేయవద్దని పిడియస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేయొద్దన్నారు. పేకాట, బెట్టింగ్, బహిరంగంగా మద్యం తాగడం లాంటి అసాంఘిక చర్యలకు పాల్పడవద్దని వీటిపై పోలీసుకు సమాచారం ఇవ్వాలని యస్పీ విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు అందించాలి

నవతెలంగాణ-పెనపహాడ్



ప్రతి ఇంటికి మిషన్ భగీర థ నీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకుల చిన్న పంగు నరసయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదేళ్ళ గ్రామంలో ప్రజా సమస్యల అధ్యయనం పేరుతో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర సర్వే నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన మిషన్ భగీరథ నీరు చేదేలలో అన్ని ప్రాంతాలకు రావడం లేదని ఆయన అన్నారు. ట్యాంకుల ఉపయోగం లేకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్లు ఇంటింటికి పైపులైన్ కలెక్షన్ ఇచ్చి ఓన్లీ ఒక ఐరన్ పైపు మాత్రమే బాతి వాటర్ కలెక్షన్ లేకుండా వదిలిపెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్స్ సొరవ తీసుకొని గ్రామ మొత్తానికి ఎల్టి లేని వేసి త్రాగునీరు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. డబల్ బెడ్ రూమ్ దగ్గర నీటి సమస్య తీవ్రంగా ఉన్నదని అక్కడ ఉండే వారు వేల రూపాయలకు వాటర్ పైపుల్నికొని తెచ్చుకొని వాడుకుంటున్నారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు గ్రామ శాఖ కార్యదర్శి కొండమీది రాములు పార్టీ సభ్యులు కొండమీది గోపయ్య కొండమీది ఎంకన్న కొండవీటి మలు సూరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న కేశగాని సైదులు, ప్రకాశం ,దేశ గాని వెంకటేశం, లకుమల్ల నరసయ్య, కొండమీది శ్రీను, బెల్లంకొండ వెంకన్న పాల్గొన్నారు.

సీఈఓ, స్టాఫ్ అసిస్టెంట్‌లపై సస్పెన్షన్ వేటు

మునగాల: తాడువాయి సింగిల్ విండోలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన సీఈఓ నాగేందర్, స్టాఫ్ అసిస్టెంట్ కోటయ్య, కంప్యూటర్ ఆపరేట ర్ షేక్ పర్వీన ను విధుల నుంచి స స్పెండ్ చేసినట్లు జిల్లా సహకార అధికారి ఎస్. పద్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిపై 51 ఎంక్వరీ కి ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. 51ఎంక్వరీ నివే దిక సమర్పించిన అనంతరం బా ధ్యులైన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలి

- అక్రమ కేసులు ఎత్తివేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు
- కొత్త బస్టాండ్ వద్ద భారీ రాస్తారోకో



సూర్యాపేట



కోదాడ టౌన్

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల వేలాన్ని ఆపాలని విద్యార్థుల మీద, సీపీఐ(ఎం) నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బుధవారం స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన రాస్తారోకోలో ఆయన మాట్లాడారు. 400 ఎకరాల యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను విరమించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం నాయకులను పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూజికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నె మ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, పులుసు సత్యం, పార్టీ పట్టణ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, పార్టీ రూరల్ మండలం కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, నాయకులు మేకన బోయిన సైదమ్మ, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, గుండాల పుల్లయ్య పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ వీరారెడ్డి, వట్టె ఎర్రయ్య, దోరేపల్లి రఘు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మోతె: విద్యార్థులు, సీపీఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలనిఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు ప్రభుత్వం డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మండల కేంద్రంలో సూర్యాపేట ఖమ్మం రహదారిపై రాస్తారోకో నిర్వహించి మాట్లాడారు. 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించిన భూములను ప్రభుత్వం వేలంపాటను తక్షణమే ఆపివేయాలన్నారు. విద్యార్థుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో మండల కమిటీ సభ్యులు సోమ గాని మల్లయ్య బానోతు లచ్చిరాం గుంటగని



మోతె..

యేసు భానోతు వెంకన్న చెరుకు శ్రీను ఒగ్గు సైదులు కోడి లింగయ్య భానోత్ పాప వల్లోజు ఉపేందర్ లింగరాజు పాల్గొన్నారు.

నూతనకల్: హైదరాబాదులోని హెచ్‌సీయూ భూమి వేళాన్ని వెంటనే ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేయారు. బుధవారం మండల కేంద్రంలో భూమి వేళాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ప్రజాసంఘాల నాయకులు నల్ల ప్యాడ్ చిన్ని ధరించి సూర్యాపేట దంతాలపల్లి రహదారిపై ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసంఘాలపై పోలీసులతో తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బొజ్జ శ్రీనివాస్, పోలేపాక శ్రీనివాస్, బాణాల మధుసూదన్ రెడ్డి, పులుసు లింగయ్య, బత్తుల వెంకన్న, పోలేపాక మధు, దూదిగాని మధు, సతీషు పాల్గొన్నారు

కోదాడ టౌన్: విద్యార్థులుపై కేసులు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు నాలుగు రోజుల నుండి విద్యార్థుల పైన నిరసనకారుల పైన అక్రమ అరెస్టులు చేయటం సరియైనది కాదని అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరు అని వారు హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల కోసం సిపిఎం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రజా ఉద్యమాలు ఆపాలని ప్రభుత్వం పోలీసులు ఉసిగొలిపి విచ్చిన్నం చేయాలని చూస్తే వామపక్షాలు ప్రజా సంఘాలు విద్యార్థి తలుసుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని వారి హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ జి మరియన్న ప్రజాసంఘాల నాయకులు ఏసోబు ఏడుకొండలు శ్రీనివాస్ సత్తిరెడ్డి వెంకన్న శరభంద రెడ్డి రాంబాబు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూమి విక్రయ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కోరుతూ నడిగూడెం మండల కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఏనుగు వీరాంజనేయులు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, సంపత్ పిచ్చయ్య శాఖ కార్యదర్శులు అనంతల కృష్ణయ్య, బొడ్డు సత్యనారాయణ, కొరట్ల సాయి, సంపత్ వీరబాబు, రామయ్య, గోపి, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు...

గరిడేపల్లి: ప్రభుత్వ భూమిని వేలం వేయవద్దని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపేందుకు వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించటం సరైనది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మునగాల: యూనివర్సిటీ భూమిని ప్రభుత్వం అమ్మాలనే ఆలోచనను విరమించుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, దేవరం వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్య దర్శి బుర్రి శ్రీరాములు, పార్టీనాయ కులు దేవరం వెంకటరెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శులు గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, దేవరం శ్రీనివాసరెడ్డి, నెమ్మది ముత్తయ్య, లపంగి గోపాలం, ఇటికాల వెంకయ్య, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయంలో నిరసన తెలిపిన సీపీఐ(ఎం), విద్యార్థి నాయకుల అరెస్టులను ఖండిస్తూ బుధవారం పట్టణంలో ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టత నివ్వాలని, 400 ఎకరాలు యూనివర్సిటీ కిందనే ఉంచాలన్నారు. భూములను కాపాడాలని ఆందోళన, పోరాటం చేస్తున్న పార్టీ నాయకుల,విద్యార్థి నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నిరసన, రాస్తారోకో నిర్వహించడం జరిగిందన్నారు. ఇందిరాగాంధీ హయాంలో యూనివర్సిటీకి ఇచ్చిన భూముల్లో ఇంచు కూడా వేరే వారికి కట్టబెట్టడం సరైనది కాదన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిఐటియు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుశీలం శ్రీను, ఎలక సోమయ్య గౌడ్, జిఎంపిఎస్ జిల్లా నాయకులు పాశం వెంకటనారాయణ, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మ కొమ్మ యోన, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, తురక వీరయ్య పంగా వెంకటి, గణపవరపు శ్రీను, దుగ్గి వేణు,ముశిని శంభయ్య ,కిషోర్, నక్కినబోయిన శంభయ్య, ఇంటి తరువయ్య, గోవిందు తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎస్): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అక్రమంగా వేలం వేసి భూములను అమ్మకోవాలని చూస్తున్నా రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి వెళ్లకుండా నిరసన కార్యక్రమాలు కూడా చేయకుండా ఆత్మకూరు ఎస్ మండలం సీపీఐ(ఎం) నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకట రెడ్డి మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు సానబోయిన ఉపేందర్, ఎరుకల నాగరాజు ఉన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | ఏప్రిల్ 03, 2025 | www.navatelangana.com

గొర్రెల మేకలపెంపకందారుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-వలిగొండ రూరల్



ప్రభుత్వం గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్ అన్నారు.బుధవారం మండలంలోని గోకారంలో గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ప్రభుత్వం గొర్రెల పంపిణీలో లబ్దిదారులకు నేరుగా ఇస్తామన్న నగదు పంపిణీ చేయాలన్నారు.మూగజీవాలకు ఉచితబీమా ఏర్పాటు చేయాలన్నారు.గొర్రెలు,మేకల పెంపకందారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిం చాలని,గ్రామాలలో విపరీతంగా పెరిగిన వీధికుక్కలు నివారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నారి వెంకటేష్, నారి రామస్వామి,మందుల యాదయ్య,రావుల ఈశ్వరయ్య,నారి నర్సింహ, బీరప్ప,రమేష్, బాలకృష్ణ,కొమ్ము నరేష్,కొండే నర్సింహ,కొండే చంద్రయ్య,కడగంచి శివయ్య,కొమ్ము యాదయ్య,మందుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌నగర్‌లో నీటికి కటకట

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని బస్టాండు వెనుక గల హనుమాన్ నగర్ లో నీళ్లు రాక గత పది రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పది రోజుల నుండి పట్టించుకున్న నాధుడు లేరని కాలనీవాసులు వాపోతున్నారు. మిషన్ భగీరథ వాటర్ లైన్ కూడా రాలేదని, ఓన్లీ జంగాల ఇండ్లలో ఉండే బోరు ద్వారా మాత్రమే నీళ్లు రావడం జరుగుతుందని కాలనీ వాసులు చెబుతున్నారు. వార్డు ప్రజలకు నీరందించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.



ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ప్రాక్టికల్ పరీక్షలు బహిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రయివేట్, డిగ్రీ పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరుతూ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రాక్టికల్ పరీక్షలను బహిష్కరించారు ఈ సందర్భంగా సాయికృప డిగ్రీ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం



పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడు దల చేయకపోవడంతో కళాశాలలు నడపలేకపోతున్నా మన్నారు. సకాలంలో అధ్యాపకులకు వేతనాలు చెల్లించలేక పోతున్నామని తెలిపారు. ప్రస్తుతపరిస్థితుల్లో విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-తుర్కపల్లి

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆలేరు వ్యవసాయ కమిటీ చైర్మెన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి, తహసీల్దార్ దేశ్యానాయక్,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు.బుధవారం మండలపరిధిలోని తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ చేసి మాట్లాడారు. ఏ రాష్ట్రంలో కూడా పేద ప్రజల కోసం సన్నబియ్యాన్ని



అందించిన ప్రభుత్వాలు లేవ న్నారు.ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కు తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షుడు కుకుటపు నవీన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగనారాయణరెడ్డి,జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొనకన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్,బోయిన కొండల్, ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్‌కె.హుస్సేన్ పాల్గొన్నారు.

మతవిద్వేషకులే పగడాల ప్రవీణ్ మరణానికి కారణం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మత విద్వేషకులే పగడాల ప్రవీణ్ మరణానికి కారణమని క్రైస్తవ సంఘం ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు రెవరన్ హైదర్ పీటర్ అన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాజమండ్రి వద్ద ,సంఘ సేవకులు పగడాల ప్రవీణ్ మరణానికి నిరసనగా ఆలేరు మండలకేంద్రంలో బుధవారం నియోజక వర్గంలోని వివిధ మండలాల చెందిన పాస్టర్లు, క్రైస్తవ సంఘం సభ్యులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది మతవిద్వేషకులు ఆయన్ను మట్టుపెట్టారని ఆరోపించారు.హంతకుల గురించి ప్రభుత్వానికి



తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బక్క ఏలియా,పాస్టర్, వాయిస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పీటర్ బాబు, జనరల్ సెక్రెటరీ ప్రభుదాస్, ట్రెజరర్ రెవరెండ్ సుధాకర్ పాస్టర్, సెక్రటరీ జాన్ జాంగిర్, జీవరత్నం, ప్రభుదాస్, సుధాకర్ వి సుధాకర్, సాల్మన్ రాజు, దేవదానం ,జయరాజు పాస్టర్, పాల్‌రెడ్డి, జోసెఫ్ అనిత, క్రిస్టఫర్, విజయ్, హరిబాబు, వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

3న చలో సెక్రెటేరియట్ ముట్టడిని జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 3న చలో సెక్రెటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు డిమాండ్ చేశారు. బుధవారం సుందరయ్య భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి పేరుతో 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. 1969 లో జరిగిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రభావంతో



కేంద్రంలోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని కేటాయిస్తూ అందుకు 2300 ఎకరాల భూమిని సేకరించి యూనివర్సిటీకి అప్పజెప్పిందని గుర్తు చేశారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,అరెస్టు చేసిన విద్యార్థి సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 3న విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చలో సెక్రెటేరియట్‌ను నిర్వహిస్తున్నామని ,ఈ కార్యక్రమానికి వేలాది మంది విద్యార్థులు హాజరు కావాలని కోరారు.



సన్నబియ్యంతో పేదల కుటుంబాలకు ఊరట

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన్ని నిలబడుతుందని, రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం పేద కుటుంబాలకు ఎంతో పెద్ద ఊరట అని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్,ఎంపీడీఓ భూక్యా యాకూబ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరోద్దీన్, మాజీ సర్పంచులు గోదాసు శిరీష పృథ్వీరాజ్, గుత్తా నర్సింహారెడ్డి, జినుకల ప్రభాకర్, గాదెశోభారాణి, మల్లారెడ్డి, ఎండి రెహాన్, మడూరి జ్యోతి, ఎండి అక్రమ్, బట్టే సంతోష్‌కుమార్, కొమ్ము శేఖర్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు కుమార్, నల్ల వెంకట్‌రెడ్డి, పల్లపు రాములు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములను కార్పొరేట్లకు దారాదత్తం చేయొద్దు

నవతెలంగాణ-భువనగిరి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైనా నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.బుధవారం ఆపార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జగ్జీవన్ రామ్ చౌరస్తా, భువనగిరిలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వ నిర్బంధం, అక్రమ అరెస్టులను ఖండిస్తూ రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సీయూలో భూముల వేలాన్ని నిలిపివేయాలన్నారు. ఓయూలో అప్రజాస్వామిక సర్క్యులర్‌ను ఉపసంహరించుకోవాలని కోరారు.యూనివర్సిటీ భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు.ఆ భూములను కార్పొరేట్‌శక్తులకు అప్పగించి యూనివర్సిటీ మూలాలను దెబ్బతీయవద్దని సూచించారు. సీఎం



చౌటుప్పల్‌లో..

రేవంత్‌రెడ్డి ఆరు గ్యారెంటీలతో పాటు అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ఏడో గ్యారంటీ అయినా ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెంట్రల్ యూనివర్సిటీ చెందిన 400 ఎకరాల భూమి వేలం ప్రక్రియను వెంటనే నిలిపివేయాలన్నారు. అక్కడ విధించిన 144 సెక్షన్‌ను, విద్యార్థులపై నమోదు చేసిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కొండమడుగు నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజయ్య, మండల కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, అనాజిపురం శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, నందనం శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, నాయకులు బొడ్డు కిషన్, ఈర్ల రాహుల్, నేహాల్, శానగొండ రాము, బండారు శ్రావణ్, వెంకటేష్ పాల్గొన్నారు.

వలిగొండ: మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆపార్టీ మండలకార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం కార్పొరేట్లకు ధారదత్తం చేసే అనాలోచితమైనా నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గణపతిరెడ్డి,



భువనగిరిలో..

మండల కార్యదర్శివర్గ సభ్యులు కందడిసత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కల్యూరి రామచందర్,దుబ్బలింగం, పట్టణకార్యదర్శి గర్దాసు నరసింహ,నాయకులు చేగురి నరసింహ,రాధారపు మల్లేశం, కొండూరు సత్తయ్య, ద్యానబోయిన యాదగిరి, వేముల నాగరాజు, మాదుగులవెంకటేశం, మైసొళ్లనరేందర్,వనంబాను చందర్,నరసింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యొక్క 400 ఎకరాల భూమిని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి ,దుబ్బాక జగన్,పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాలమధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి నాయకులు జంగారెడ్డి,పాండురంగారెడ్డి,అనసూయ,సాయి, వెంకటేశ్, శ్రీరాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం: హెచ్సియు యూనివర్సిటీ లోని 400 ఎకరాల భూముల అమ్మకాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.



సంస్థాన్‌నారాయణపురంలో..

అంతకుముందు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు ధోనూరు నర్సిరెడ్డి,మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్ట రాములు, జెనిగల నరసింహ,మండల కమిటీ సభ్యులు కర్తాలభిక్షం, శివశెట్టిలాలయ్య, రాచకొండకృష్ణ,బొమ్మగాని శంకరయ్య, కుక్కలఅంజయ్య,గంగాదేవిభిక్షపతి,బద్దం నర్సిరెడ్డి, రామాం జనేయులు, దొడ సత్తిరెడ్డి, చింతకాయల లింగస్వామి,దోనూరు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ అక్రమ అరెస్టులను వ్యతిరేకించండి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

చౌటుప్పల్: హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు, యూనియన్ నాయకుల మీద పోలీసు నిర్బంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి కోరారు. బుధవారం పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఆ పార్టీ మండల, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో



భూదాన్‌పోచంపల్లిలో..

నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌సీయు భూముల పరిరక్షణ కోసం సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా



వలిగొండలో..

మండలవ్యాప్తంగా సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టుచేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, నాయకులు బండారు నర్సింహ, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, ఆకుల ధర్మయ్య, కొండె శ్రీశైలం, రత్నం శ్రీకాంత్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బాతరాజు దశరథ, పాషా, చీకూరి ఈదయ్య, ఎమ్‌డి.జానీ, ఎస్ఎఫ్ఐ నాయకులు తీగుళ్ల శ్రీనివాస్, చింతల మణికంఠ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు సన్మానం

నవతెలంగాణ-బొమ్మలరామారం



రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను మండలంలోని రేషన్‌డీలర్లు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రేషన్‌డీలర్లు మాట్లాడారు.ప్రస్తుతం ఒక క్వింటాకు రూ.140 కమీషన్‌ను ప్రభుత్వం ఇస్తుందని, చాలీచాలని కమీషన్ వల్ల డీలర్ల కుటుంబాలు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం వెనుక ప్రతి గ్రామంలోని రేషన్‌షాప్ డీలర్ల కృషి ఉందన్న విషయాన్ని ప్రభుత్వం మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపు క్వింటాలకు 300 రూపాయల కమీషన్‌తో పాటు రూ.5వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన రేషన్ డీలర్లు హైదరాబాద్ మినిస్టర్స్ క్వాటర్స్ లో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యని కలిసి డీలర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసు కొచ్చారు.తక్షణమే స్పందించిన ఐలయ్య అసెంబ్లీ సమావేశాల్లో డీలర్ల ఆవేదనను ప్రభుత్వ ఆవేదనగా భావించి విషయాన్ని ప్రభుత్వం, సీఎం,మంత్రుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా అందరి డీలర్ల హృదయాల్లో నిలిచారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్వి వెంకటేశం గౌడ్, డీలర్ల సంఘం మండల శాఖ అధ్యక్షులు దశరథనాయక్, రేషన్ డీలర్ల ల మండల గౌరవ సలహాదారులు బేతాళ సంధ్యా శ్రీనివాసులు, తాడెం అరుణ, ఆంజనేయులు ,మూగల స్వయంప్రభ, తిరుమల మంగ ప్రకాష్, సిద్ధగాని మురళీగౌడ్,జంగయ్య, శివకుమార్, గోవింద్‌గౌడ్, యాదగిరి ,సునీత ,తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు పొదుపు పథకం వర్తింపజేయాలని వినతి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికుల అందరికీ త్రిఫ్టు పథకంలో అనుబంధ కార్మికులకు పూర్తిస్థాయి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ఏడీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చేనేత జనసమైక్య రాష్ట్ర అధ్యక్షులు చింతకింది రమేష్, జిల్లాఅధ్యక్షులు కర్నాటి పురుషోత్తం మాట్లాడారు.చేనేత కార్మికులు మాట్లాడుతూ అధికారులు ఎంక్వయిరీ చేసిన ఇండ్లలో ఒక్కరు పేరు ఉండి మరొకరికి లేదన్నారు.దీనిపై పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. మగ్గం ఉండి జియోటాగ్ లేని కార్మికులను గుర్తించి, వారికి జియో ట్యాగు వేసి పొదుపు పథకం వర్తింపజేయాలని కోరారు.చేనేత కార్మికులకు పూర్తి న్యాయం జరిగిన తర్వాతే ఆర్‌డీ ఒకటి ఆర్‌డీ రెండు.ఫారములు ఆయా బ్యాంకులకు పంపాలన్నారు.పొదుపు పథకం జాబితా అర్హుల జాబితా, అనర్హులు జాబితా నోటీస్ బోర్డుపై అతికించాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు చిక్క కృష్ణ గంజి బసవలింగం, సీపీఐ(ఎం) నాయకులు కోడి బాలనర్సింహ, సీపీఐ నాయకులు మిరియాల కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు సీత కృష్ణ, మంగళపల్లి శ్రీహరి, టీడీపీ నాయకులు.భారతభూషణం, మురళి ,భాస్కర్, మహేందర్, విష్ణు, రాములు, ప్రవీణ్ ఉన్నారు.

సర్వాయి పాపన్న జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకం

నవతెలంగాణ-రామన్నపేట

సర్వాయి పాపన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భావండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని పురస్కరిం చుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కునూరు మల్లేశం, మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, గుణగంటి మల్లేశం, గంగపురం వెంకటయ్య, భూపతి నరసింహ, పల్లె మల్లేశం, బావండ్లపల్లి సత్యం, అంతటి మల్లేశం, కొండ శేఖర్, చెరుకు నరసింహ, గంగాపురం శంకరయ్య, గోపగోని గోపాల్, బాలగోని సత్తయ్య, కూనూరు మల్లేష్, చిన్న కాటమయ్య పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు మండలకేంద్రంలోపాపన్న 315 వ వర్ధంతి సందర్భం పురస్కరించుకొని పాపన్న విగ్రహానికి గోపా సంఘం అధ్యక్షులు బొమ్మకంటి బాలరాజు గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు గౌడ సంఘం అధ్యక్షులు గనగాని శంకర్‌గౌడ్, కమిటీ సభ్యులు దూడల చంద్రమౌళిగౌడ్, జనగాం సిద్దులుగౌడ్, రాజ శేఖర్‌గౌడ్, దూడల ప్రవీణ్ గౌడ్, కళ్లెం రాజుగౌడ్ ,శంకరయ్యగౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి: బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధం ప్రకృతిని రాష్ట్ర టీపీసీసీ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ పూలమాలతో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు దేవారం పట్టణ సేవాదళ్ ఆధ్వర్యంలో కిలానగర్‌లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాజీ పచ్చళ్ళజగన్ రాష్ట్ర కార్యదర్శి పిట్టలబాలరాజు, చామల యువసేన అధ్యక్షులుహెరాకర్ శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చల్ల గురుగుల రఘుబాబు ఓబిసి జిల్లా అధ్యక్షులు కొత్త బాలరాజు, మైనార్టీ నాయకులు ఎండి కరీం, సుబ్బూరు సిద్దేశ్,వల్లపు నరసింహ యాదవ్, కనుగంటి ప్రేమ్‌కుమార్ ,సేవాదళ్ డాకూరి ప్రకాష్, పల్లెపాటిరామాంజి పాల్గొన్నారు.

ఆత్మకూరుఎం : మండలకేంద్రంలోని గౌడసంఘం కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్‌గౌడ్, సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ పూల మాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ మండల అధ్యక్షులు రంగ సత్య నారాయణ ,రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మెన్ గుండెగాని ఐలయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేష్,సంఘం ఉపాధ్యక్షులు నాతి రాజు, డైరెక్టర్లు రంగస్వామి, లోడి శ్రీను,నాయకులు చెరుకువిష్ణు, చెరుకు శ్రీను,రాగటి సత్య నారాయణ, బూడిది శేఖర్, నరసింహ పాల్గొన్నారు.

మహనీయుల జయంతులను సామరస్యపూర్వహక వాతావరణంలో జరపాలి

- డీసీపీ ఆకాంక్షయాదవ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ఈనెల ఐదవ తేదీనుండి 14వ తేదీవరకు జరిగే మహనీయులు బాబు జగ్జీవన్‌రామ్, మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సామరస్య పూర్వహక వాతావరణంలో జరుపు కోవాలని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఆకాంక్షయాదవ్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతులను ప్రశాంతంగా నిర్వహించాలని, ఇందుకోసం నిర్వాహకులు మంచి కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. మహనీయుల జయంతోత్సవాలలో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర బైక్ స్టిక్కర్లను ఆవిష్కరించి బైక్‌లకు అంటించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు బర్రె జహంగీర్, మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు, ఎండి ఇలియస్, బండారు రవివర్ధన్, ఈరపాక నర్సింహ, పడిగెలప్రదీప్, వెంకట నర్సింగ్‌నాయక్, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, దర్గాయి హరిప్రసాద్, ఇటుకల దేవేందర్, దుబ్బ రామకృష్ణ, పొలిశెట్టి అనిల్, డాకూరి ప్రకాష్, నాగరంశంకర్, బానోతు భాస్కర్‌నాయక్,అందె నరేష్,భూషపాక మనీష్, అందే సాయి,దాసరి మధు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సుధగాని శ్రీహరిగౌడ్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుధగాని శ్రీహరిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి, దండబోయిన గణేష్ యాదవ్ బుధవారం ప్రకటించారు.ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ , జనరల్ సెక్రెటరీగా ఐరెని కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుడ్లస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ధృవీకరణపత్రాలు అందజేశారు.

బీసీల ఢిల్లీ మహాధర్నాలో పాల్గొన్న ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌను



బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని నిరసిస్తూ బుధవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘాలకు మద్దతుగా చలో ఢిల్లీ మహాధర్నాలో రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని మద్దతు తెలుపుతూ ప్రసంగి ంచారు. ధర్నాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖతో పాటు, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిసిన శంకరయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీమంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య బుధవారం హైదరా బాదులోనే నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాల గురించి పలు సూచనలు చేశారు.ఆలేరు పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని, మాజీ మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన శంకరయ్యను అభినందించారు.



ఆహారపు అలవాట్లను మార్చుకుంటే ఆరోగ్యం

నవతెలంగాణ-నకిరేకల్



గ్రామసంక్షేమానికి కుటుంబాల ఆరోగ్యమే మూలమని, కుటుంబంలో ప్రతిఒక్కరూ ఆహార నియమాలను పాటిస్తూ దురలవాట్లకు దూరంగా ఉంటే ఏ రుగ్మతలు దరిజేరవని ఓగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యోగస్వి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఓగోడు గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో మూడవరోజు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామస్థులందరూ వైద్యసిబ్బంది సేవలను వినియోగించుకోవాలని, ఏ చిన్న జబ్బు చేసినా ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిణి కె.హరిత, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాసాచారి, మధుసూదన్ రెడ్డి, డా.శంకర్, శ్రీను, సతీష్, శివశంకర్, నర్సింహాచారి పాల్గొన్నారు.

జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సై మునగాల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ (హెడ్ క్వార్టర్ లో) ఈనెల 5 న జిల్లా పోలీసు వారి ఆధ్వర్యంలో నిర్వహించే" యువతేజం మెగా జాబ్ మేళా "ను మండల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై.మునగాల కృష్ణారెడ్డి బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు.వందకు పైగా కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని పేర్కొన్నారు.కనీస విద్యార్హత పదవ తరగతి అని మండలానికి చెందిన యువతీ యువకులు తమ వివరాలను పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు వెంటనే అపాయింట్మెంట్ లెటర్ ఇవ్వటం జరుగుతుందని మండలంలోని అన్ని గ్రామాల నుండి యువతీ యువకులు అధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు. జాబ్ మేళా ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని యువతీ యువకులు తమ 10 సెట్ల రెస్యూమ్ లతో ఇంటర్వ్యూ కు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్ రెడ్డి,సైదులు,వహీద్,వినీత్,రమేష్, యాదయ్య పాల్గొన్నారు.

బస్ షెల్టర్‌లేక ప్రయాణికుల ఇక్కట్లు

నవతెలంగాణ-చండూరు

చండూర్ పట్టణంలోని చౌరస్తాలో బస్సు సెంటర్ లేకపవడంతో ప్రయాణికులు, స్కూల్ విద్యార్థులు, కూలీలు ఇక్కట్లు పడుతున్నారు. వేసవికాలం కావడంతో ఎండలు మండిపోతున్నాయి. ప్రయాణికులకు నిలువ నీడ లేక ఇక్కట్లు పడుతున్నారు. నిలువ నీడ, నీరు లేదు. కూర్చునే పరిస్థితి లేదు. రోడ్డుపైనే జనం పడిగాపులు కాస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ చౌరస్తా నుంచి ఉపాధ్యాయులు, కళాశాల, ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ప్రభుత్వ, పాఠశాల విద్యార్థులు, గుర్రంపోడు, నాంపల్లి, మునుగోడు, చౌటుప్పల్, మాల్, హైదరాబాద్ కు రాకపోకలు చేస్తుంటారు. ప్రయాణికులు రోడ్డు పక్కన నిలిచి ఉండడం వలన ప్రమాదాలు అయిన సంఘటనలు కూడా ఉన్నాయి.

చండూర్ రెవిన్యూ డివిజన్ గా మారినందున రియల్ ఎస్టేట్, వివిధ వ్యాపారాలు ఎక్కువగా ప్రజల రాకపోకలు సాగుతుంటాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న చౌరస్తాకు రాక తప్పదు. చౌరస్తాలో బస్సు సెంటర్ ఏర్పాటు చేయకపోవడం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండకు, ఎండుతూ... వానకు తడవాల్సి వస్తుందని, ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.



బస్ షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు పడుతున్నారు
కల్లెం సురేందర్ రెడ్డి ఉద్యమకారుడు, లక్కినేని గూడెం

స్థానిక చౌరస్తాలో బస్సు కోసం వందల కొద్ది మంది ప్రయాణికులు ఎదురుచూస్తుంటారు. బస్ షెల్టర్ లేక రోడ్లపై నిలిచి ఉంటున్నారు. కొందరు షాపుల ముందు నిలబడితే .. దుకాణం ముందు నిలబడొద్దని షాపుల నిర్వాహకులు చివాట్లు పెడుతున్నా రు. నిలబడక తప్పడం లేదు. కొన్నిసార్లు రోడ్ల పక్కన నిలబడడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. స్థానిక ఎమ్మెల్యే స్పందించి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలి.

బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్‌పై అవగాహన పెంచుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) విధులు, నూతన ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలు, పరిశ్రమలకు ఇచ్చే సర్టిఫికెట్లు, వినియోగదారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బీఐఎస్ చేపట్టిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అంద జేసినట్లు క్యాట్కో రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య, జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్ తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) , ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం -మార్చి 15 -2025 తర్వాత మార్చి 16 నుండి ఏప్రియల్ 05 వరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులను కలిసి 'క్వాలిటీ కనెక్ట్ క్యాంపేయిన్7.0' పై అవగాహన కల్పిస్తామని వారన్నారు. ఈ కార్యక మంలో జిల్లా వినియోగదారుల క్లబ్‌లో సభ్యులు తోట సాయిప్రణీత్, ఆకోజు విరాట్ పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలంలో అప్పన్నపేటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ప్రారంభించారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో తహసిల్దార్ కవిత, డిటిసిఎస్ రాజశేఖర్, సివిల్ సప్లై అధికారి ప్రమోద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సర్ధార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరిలోని పూలే అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్థంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పాపన్న16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ చత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్. సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్. టిఆర్ఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్, డాక్టర్ రామచంద్రన్ గౌడ్,డాక్టర్ గిరి గౌడ్,డాక్టర్ సాయి గౌడ్, గిలకత్తుల మల్లయ్య గౌడ్, గిలకత్తుల హనుమంత్ గౌడ్, కారు పోతుల నరేష్ గౌడ్, అనంతుల నరేష్, కొంపెల్లి వీరమల్లు.పానుగంటి శ్రీను, మురళి, శ్రావణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ నాయకుడు రిజ్వాన్ మృతి

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేటలో మంగళవారం రాత్రి సద్దుల చెరువు కట్టపై జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ రిజ్వాన్(31) మృతి చెందగా స్వల్ప గాయాలతో స్నేహితుడు అరిఫ్ బయట పడ్డాడు.



పోలీసుల కథనం ప్రకారం.. రిజ్వాన్ తన స్నేహితుడైన అరిఫ్‌ని స్థానిక జేజే నగర్‌లో ఇంటి వద్ద దించేందుకు బైక్‌పై వెళుతుండగా సద్దుల చెరువు రహదారిలో మహా ప్రస్థానం వద్దకు రాగానే ఎదురుగా కారు రావడంతో బైక్ అదుపుతప్పగా రిజ్వాన్ ఎగిరి పక్కనే ఉన్న గుంతలో పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో రిజ్వాన్ అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక కూర్చున్న అరిఫ్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. జ్వాన్ తండ్రి ఖాజా ఇసరార్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. ఒక్కగానొక్క కుమారుడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఇటీవలే వివాహం అయిన రిజ్వాన్‌కు బాబు వున్నాడు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మత పెద్ద అలిమ్ మౌలానా అతహర్ సాహెబ్, సీనియర్ జర్నలిస్ట్, హఫీజ్ ఖలీల్ అహ్మద్‌తో పాటు ముస్లిం సోదరులు కుటుంబాన్ని పరామర్శించారు.పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డుల్లోని మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ నాయకులు, మహిళలు ఖాళీబిందెలతో పట్టణకేంద్రంలో ర్యాలీ నిర్వహించి, అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బార్ షాపుల మీద ఉన్న ధ్యాస ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడంలో లేదని విమర్శించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పదవుల కోసమే తపిస్తున్నారుతప్ప ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదని విమర్శించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, నాయకులు దూడల బిక్షంగౌడ్, రమణగోని శంకర్, కైరంకొండ అశోక్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె చిరంజీవి, రమణగోని దీపిక, తడక సురేఖ, గోశిక నీరజ, ఉడుగు విజయలక్ష్మి, ముత్యాల పుష్ప, బుడ్డ సురేశ్, సత్తమ్మ, అయిలమ్మ, నర్సమ్మ శ్రీలత, అశ్విని, ప్రసన్న, నస్రీన్, జ్యోతి, ఆండాలు, మహేశ్వరి, రమ, దేవి, శిరీష పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ బాపూజీ నగర్ లో సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు సంక్షేమ పథకాలు పేదలకు అందించాలనే లక్ష్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. లబ్ధిదారులు సన్న బియ్యం తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తాసిల్దార్ హరిబాబు తాజా మాజీ కౌన్సిలర్లు, నాయకులు డీలర్లు పాల్గొన్నారు.

నల్లమలఅడవిలో సేవా కార్యక్రమం-విద్యుత్ ఉద్యోగుల సంకల్పం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజన కుటుంబాలకు మద్దతుగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ టీసీ రాష్ట్ర నాయకులు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నుండి ప్రత్యేక సేవ బృందం ఏర్పడి, నల్లమల అడవుల్లో ఒక రోజు కార్యక్రమంలో భాగంగా బుధవారం కొల్లం చెంచు పెంటకు చేరుకుంది.అమరాబాద్ రిజర్వు ఫారెస్ట్ పరిధిలోని ఈ ప్రాంతంలో గిరిజన కుటుంబాలు మౌలిక వసతుల లేకుండా జీవనం సాగిస్తున్న సంగతి తెలుసుకుని,



విద్యుత్ శాఖ రెవెన్యూ ఉద్యోగి కళ్లెం శ్రీనివాస్ రెడ్డి తీసుకున్న ప్రోత్సాహంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధ్యతగా ముందుకు వచ్చిన విద్యుత్ ఉద్యోగులు ప్రతి కుటుంబానికి దాదాపు రూ.5,000 పై విలువైన వంటకు సంబంధించిన స్టీల్ సామాన్లు, బిందెలు, బకెట్లు, గిన్నెలు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కల శెట్టి కృష్ణ, కుక్కల సతీష్, రాజశేఖర్, కుసుమ విజయ, రాధిక, అరుణ్ కుమార్, గడేరాజు వెంకటేష్, సర్వేశ్వర్, అశోక్, భాస్కర్, అరుణ్ కుమార్, కుసుమ విజయ, గూడూరు శ్రీలత, రామకృష్ణ, గుడిసెల ప్రభాకర్, నాగరాజు, కోటేష్, బాలు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్‌లో...

ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలో 1, 13 వార్డులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500 కు గ్యాస్ సిలిండర్ పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలతో ముందుకెళుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ఎస్.కే. జమీరుద్దీన్, కమిషనర్ బాలయ్య, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కేతేపల్లి : నేడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరం లాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలించినప్పటికీ పేదలకు సన్న బియ్యం ఇవ్వలేకపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి ఎంపీడీవో బి శ్రీనివాసరావు డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల డైరెక్టర్లు షేక్ లతీఫ్ భయ్యా ముత్తయ్య మాజీ సర్పంచ్ జటంగి ముత్తమ్మ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్ మాజీ జెడ్పిటిసి సభ్యులు కోట మల్లికార్జున రవు మాజీ ఎంపిటిసి సభ్యులు బొజ్జ సుందర్ మట్టి సునీత ,తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నార్కట్ పల్లి లోని స్థానిక వేణుగోపాలస్వామి గుడి ఎదురుగా మాంద్రా రోడ్డులో గల రేషన్ షాప్ నెంబర్ 29 లో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తహసిల్దార్ వెంకటేశ్వర్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అ ప్రభుత్వం ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని 5 రూపాయలకో 10 రూపాయలకో రైస్ మిల్లులలో అమ్మేటటువంటి ఒక దందా నడుస్తుందని ఈ దందా వల్ల మధ్య దళారులు బాగుపడుతున్నారన్నారు. ప్రజలకైతే ఎలాంటి ప్రయోజనం లేదని ముఖ్యమంత్రి భావించి ఈ రాష్ట్రంలో దాదాపు 90 లక్షల మంది రేషన్ కార్డుదారులకు గాను రెండు కోట్ల 10 లక్షల మందికి రేషన్ బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇంకొక 30 లక్షల రేషన్ కార్డులు కావాలని దరఖాస్తులు వచ్చాయని త్వరలో వారికి కూడా రేషన్ కార్డులను ప్రభుత్వం సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు ,మండల స్పెషల్ ఆఫీసర్ సుచరిత, ఎంపీడీవో ఉమేష్ ఆర్ ఐ తరుణ్ ,నకిరేకల్ సిఐ నాగరాజు ,స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ ,మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య ,మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ,సట్టు సత్తయ్య బండ నరేందర్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి ,మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, పుల్లెంల అచ్చాలు, జేరిపోతుల భరత్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : పేద ప్రజల ఆకలి తీర్చేందుకే తమ ప్రభుత్వం సన్నబియ్యాన్ని అందజేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం మండలంలోని ఐటిపాముల, కట్టంగూరు, ముత్యాలమ్మ గూడెం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. లబ్ధిదారులు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,



నార్కట్‌పల్లిలో...

మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు, తహసీల్దార్ గగులోతు ప్రసాద్, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్,డిటిసిఎస్ జ్యోతి, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పెద్ది చుక్కయ్య ఆర్ ఐ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు,రేషన్ డీలర్లు ఉన్నారు

శారాజీపేట పీహెచ్‌సీలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజీపేట పీహెచ్‌సీలో హెల్త్‌సెంటర్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా వ్యవసాయ కార్మిక సభ్యులు జూకంటి పౌలు అన్నారు.ఆలేరు మండలంలోని శారాజీపేట్ గ్రామంలో ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ లేదని, నెట్ లేదని, ఇబ్బందికి గురవుతున్నారన్నారు.వెంటనే ఇంటర్నెట్ సౌకర్యాలు



కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కంప్యూటర్ నెట్ సౌకర్యాలు లేక ఇబ్బందికరంగా ఉంటుందని డాక్టర్ భార్గవి తెలియజేశారన్నారు. ఉపాధికూలీలకు చికిత్స అందించేందుకు సెట్ ఇవ్వాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశావర్కర్ల ద్వారా పంపిణీ చేయాలని కోరారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రోజు కూలి 800 ఇవ్వాలని కోరారు. 200 రోజులు పని కల్పించాలని ,ఎండాకాలం తీవ్రతరం ఎక్కువైందని, టెంట్లు వేయాలని, మంచినీళ్ల గ్రామ పంచాయతీ ద్వారా సప్లై చేయాలని, గడ్డపార కొనుగోలుకు డబ్బులు ఇవ్వాలని, నాలుగు కిలోమీటర్ల దూరం ఉంటే వారికి మెయింటనెన్స్ డబ్బులు ,అలవెన్స్ ఇవ్వాలని కోరారు. గ్రామాలలో పల్లె దవాఖానలు 6 ఏర్పాటు చేశారని,డాక్టర్లు సమయపాలన పాటించడం లేదని విమర్శించారు.బీపీ, షుగర్‌కు సంబంధించిన మందులు టాబ్లెట్లుఅందజేయాలని వైద్య శాఖను కోరారు.

జీపీ కార్మికులకు ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని ధర్నా

ఆత్మకూరుఎం: ప్రతినెల ఒకటవ తేదీన ప్రభుత్వం ట్రెజరీ ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు(జీతాలు) ఇవ్వాలని కోరుతూ బుధవారంమండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట మండల గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు ఇవ్వాల్సిన బకాయి వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించకుంటే ఈనెల 19 నుంచి ఎప్పుడైనా సమ్మెకు వెళ్లేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు నోముల స్వామి అధ్యక్షులు కురెళ్ళ కిష్టయ్య ప్రధాన కార్యదర్శి రాగటి శ్రీను, కార్మికులు లక్ష్మయ్య, సుధాకర్,అంజయ్య, శ్రీను, పద్మ, లక్ష్మి, మారమ్మ, ముత్తయ్య,యాదయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పెండింగ్ క్లయిమ్స్‌ను పరిష్కరించాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లైమ్స్‌ను సత్వరమే పరిష్కారం చేయాలని ఖాళీగా ఉన్న ఏఎల్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ నల్గొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అన్నెపర్తి గ్రామంలో చైతన్య తాపీ మేస్త్రి అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మర్రి హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలు పోరాటం చేసి వెల్ఫేర్ బోర్డు సాధించుకున్నారని, దాని ద్వారా రావలసిన సంక్షేమ పథకాలకు దరఖాస్తులు పెట్టుకొని సంవత్సరాల తరబడి ఏ ఎల్ వో ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు నుండి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని పెళ్లి ప్రసూతి కానుకలను 30 వేల నుంచి లక్షకు పెంచాలని సాధారణ మరణము 5, లక్షలు యాక్సిడెంట్ మరణానికి 10 లక్షల రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గ్రామ కార్యదర్శి మామిడి అంజయ్య గంగుల నరేష్ గంట శివ మామిడి యాదగిరి కిరణ్ గంగుల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధికి నోచని బుడగజంగాల కాలనీ

- కాలనీ ఏర్పడి పదేండ్లవుతున్నా మెరుగైన సౌకర్యాలు శూన్యం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పురపాలక సంఘంలోని ఒకటో వార్డు కొలనుపాక రోడ్డు బుడగజంగాల కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కాలనీ ఏర్పడి పదేండ్లు కావొస్తున్నప్పటికీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా సీసీరోడ్లు, వీధిలైట్లు, విద్యుత్ దీపాలు, విద్యుత్‌పోల్స్ , ఇతర సౌకర్యాలు లేకపోవడంతో అక్కడ నివాసం ఉంటున్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో విద్యుత్ పోల్స్ ,విద్యుత్ దీపాలు, సిసి రోడ్లు , మరమ్మతు పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. రాత్రివేళలో పాములు సంచరిస్తున్నాయని వాపోతున్నారు. కాలనీ ఏర్పడి పదేండ్లు కావొస్తున్నప్పటికీ మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని వాపోతున్నారు. సంతోష్‌నగర్ కాలనీలో సైతం సీసీరోడ్లు 30 ఏండ్ల కింద వేసినవి కంకరతేలి ఉన్నాయని తిరిగి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. రైల్వేస్టేషన్, రైల్వేగేట్, కొలనుపాక రోడ్డు చౌరస్తా బస్టాప్ వద్ద ఐమాస్ట్ లైట్లు వెలగడం లేదని స్థానికులు తెలిపారు. వెంటనే ఐమాక్స్ లైట్లు మరమ్మతు పనులు చేపట్టాలని పురపాలక అధికారులను కోరుతున్నారు.

ఐమాక్స్ విద్యుత్ దీపాలు వెలిగేలా చూడాలి
మారుపాక రాజయ్య,విద్యుత్ రిటైర్డ్ ఉద్యోగి



ఆలేరు పట్టణం రైల్వేస్టేషన్ నుండి సంతోష్‌నగర్, రైల్వేగేట్, కొలనుపాక రోడ్డులను కలుపుతూ ఏర్పాటుచేసిన బస్టాప్ వద్ద ఐమాస్ట్ విద్యుత్‌దీపాలు ఏడాదికాలంగా వెలగడం లేదు. పురపాలక సంఘం అధికారులు ఇంటిపన్నులు వసులు చేయడం మీద ఉన్న శ్రద్ధ ,విద్యుత్ దీపాలు వెలిగించడంలో చూపడం లేదు. ఐమాస్ట్ విద్యుత్‌దీపాలు వెలిగేలా కమిషనర్ చర్యలు తీసుకోవాలి.



మిగిలిపోయిన సీసీరోడ్డు నిర్మాణపనులు చేపట్టాలి
జంగాల కాలనీవాసురాలు,సంఘపాక సుభద్ర

కొలనుపాకరోడ్డు సంతోష్‌నగర్‌లో బుడగ జంగాల కాలనీ ఏర్పడి దాదాపు పదేండ్లవుతుంది.విద్యుత్ దీపాలు, సీసీరోడ్లు లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాం. రాత్రి వేళలో విషసర్పాలు సంచరిస్తున్నాయి.పూర పాలక శాఖ అధికారులు కలగజేసుకుని విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి. సీసీరోడ్లు నిర్మించాలి. తగిన సౌకర్యాలు కల్పించాలి.

మీసేవ ఆపరేటర్లతో సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పట్టణానికి సంబంధించిన మీ సేవ కేంద్రాల ఆపరేటర్లతో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ఎం. కృష్ణారెడ్డి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ చేసే విధానంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డీఓ ఎం.కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,ఈడబ్ల్యూసీ సంబంధించిన నిరుద్యోగులకు యువకులకు విద్యార్థులకు ఉపాధి కల్పించడం కోసం వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రతిష్టాపకంగా చేపట్టిన రాజీవ్ యువవికాస పథకం దరఖాస్తు తేదీని ఈనెల 14 వరకు పొడిగిస్తూ, ప్రభుత్వం ఆన్‌లైన్ విధానంలో అనేక మార్పులను తీసుకొచ్చామన్నారు.ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలను నిరుద్యోగులు యువకులు విద్యార్థులుకు క్లుప్తంగా వివరించాలన్నారు. ఇన్కమ్ సర్టిఫికెట్ లేని వాళ్లు కూడా ప్రభుత్వం ద్వారా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవాళ్లు రేషన్ కార్డు నెంబర్‌తో రాజీవ్ యువ వికాసం పథకాన్ని అప్లై చేసుకోవడానికి అర్హుల న్నారు. ప్రభుత్వం నిర్ణయి ంచిన ధరల పట్టికను మీసేవ కేంద్రాలలో ఏర్పాటు చేయాలన్నారు.

సన్నబియ్యం పంపిణీతో పేదలకు ఎంతోమేలు

భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్



నవతెలంగాణ-బొమ్మలరామారం

సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశెట్టి చంద్రశేఖర్ బుధవారం అన్నారు.బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని హర్షం వ్యక్తం చేశారు.గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు ఉపయోగించుకోకుండా అమ్ముకున్నారని గుర్తు చేశారు. పేద ప్రజలు కడుపునిండా మూడు పూటల అన్నం తినడానికి దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి లబ్దిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ప్రతి గ్రామంలో నిరుపేదకు సన్న బియ్యం అందజేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ట్రాక్టర్ ట్రాలీని ఆటో ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెనపహాడ్


ఆగివున్న ట్రాక్టర్ ట్రాలీని ఆటో ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సింగారెడ్డిపాలెంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న పంగు జనార్ధన్(36) తన ఆటోలో పోనుగోడు నుంచి సూర్యాపేట వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో సింగారెడ్డి పాలెం గ్రామం చివరికి రాగానే రోడ్డు పైన ఆపిన ట్రాక్టర్ ట్రాలీని ఢీకొట్టింది. ఈ ఘటనలో జనార్ధన్ అక్కడికక్కడే మృతిచెందాడు. చింతకాయల బాలకృష్ణ అను వ్యక్తి తన ట్రాక్టర్‌ను ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా రోడ్డుపై నిలపినట్టుగా గుర్తించారు. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గోపికృష్ణ తెలిపారు.

స్థానిక ఎన్నికలు నిర్వహించరా..?

- అభివృద్ధికి నోచుకోని గ్రామాలు
- ఏడాది దాటిన ప్రజాప్రతినిధుల పదవీకాలం
- ఆగిపోయిన కేంద్ర రాష్ట్ర నిధులు
- అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

దేశాభివృద్ధికి గ్రామాలే పట్టుగొమ్మలని జాతిపిత మహాత్మాగాంధీ ఆనాడే చెప్పారు.స్వయం ప్రతిపత్తి కలిగిన గ్రామాలను ఆర్థికంగా పరిపుష్టి చేయాల్సిన పాలకులే.ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లోపు తిరిగి ఎన్నికల నిర్వహించాలని రాజ్యాంగం చెప్తున్నా ఆ రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన పాలకులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.సర్పంచుల పదవీకాలం ముగిసి 15 నెలలు,ఎంపీటీసీ,జెడ్పీటీసీల పదవీకాలం ముగిసి 9 నెలలు,మున్సిపాలిటీల చైర్మెన్, కౌన్సిలర్ల పదవీకాలం ముగిసి 4 నెలలు దాటింది.అయినా స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు చేయడం లేదని విమర్శలు గ్రామాల్లో వినిపిస్తున్నాయి.స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు లేని కారణంగా గ్రామాభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన కోట్లాది రూపాయల ఆర్థికనిధులు ఆగిపోయాయి.దీంతో గ్రామాభివృద్ధి 'ఎక్కడ వేసిన గొంగళి' అక్కడే అన్న చందనంగా తయారయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.కాంగ్రెస్ ఎన్నికల ముందు 6 గ్యారంటీలు, 420 హామీలను,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మహాలక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన మహిళలకు నెలకు రూ .2500 ఇస్తామని, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇండ్లు



లేని వారికి ఇండ్లు, ఇండ్ల స్థలం ఉన్నవారికి రూ.5లక్షలు , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇచ్చింది.ఆరుగ్యారంటీలు అర గ్యారంటీలయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీనికి తోడు బీసీ రిజర్వేషన్ అమలకు చట్టపరమైన అడ్డంకులు రావడం రూ.2లక్షల రుణమాఫీ,రైతుభరోసా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకుంది. ఇట్లాంటి ప్రతికూలపరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహిస్తే ఫలితాలు తారుమారవుతాయనే భయంతోనే కాంగ్రెస్ స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు వెనుకాడుతుందనే చర్చ జరుగుతుంది.

రాష్ట్రవ్యాప్తంగా 12,484 గ్రామ పంచాయతీలుండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు,71 మండలాలున్నాయి. నల్లగొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు,31 మండలాలు ఉన్నాయి.సూర్యాపేటజిల్లాలో 475. గ్రామపంచాయతీలు,23 మండలాలు ఉన్నాయి.యాదాద్రిభువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు, 17 మండలాలు ఉన్నాయి.నారాయణపురం మండలంలో 31 గ్రామపంచాయతీలో ఉన్నాయి.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నుంచి పన్నుల రూపకంగా వసూలు చేసిన డబ్బుల నుంచి నూటికి 41శాతం 15వ ఆర్థిక నిధుల కింద 2011జనాభా ప్రాతిపదికన గ్రామపంచాయతీ,మండలపరిషత్తులకు నెలవారీగా నిధులు విడుదల చేస్తుంది.5 వేల జనాభా కలిగిన గ్రామపంచాయతీకి నెలకు రూ.4లక్షలు,15 వందల జనాభా కలిగిన గ్రామపంచాయతీలకు రూ.లక్ష చొప్పున గ్రామపంచాయతీ ఖాతాల్లో జమ చేస్తుంది.యావరేజ్‌గా చూసినట్టయితే ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న 1740 గ్రామపంచాయతీలకు రూ.2లక్షల చొప్పున లెక్కించినా ఒక నెలకు రూ.34.80 లక్షలు పదవీకాలం ముగిసిన 15 నెలలు చూసినట్లయితే ఒక ఉమ్మడి నల్లగొండ జిల్లాకే రూ.5220 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన నిధులు ఆగిపోయాయి.ఇక రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల సంగతి అంతే సంగతి.గ్రామపంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరపాకపోవడం మూలంగా వందల కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకుండా ఆగిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు రాకపోవడంతో ఇన్‌చార్జి అధికారులు మాత్రం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోకుండా పన్నుల వసూళ్ల మీద అధిక శ్రద్ధ కడుతున్నట్టు ప్రజల ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించి గ్రామాలను అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చేతికందే దశలో ఎండుతున్న వరి

- మైదానాలను తలపిస్తున్న చెరువులు
- ఎండి పోతున్న బోర్లు, బావులు
- అప్పుపాలయ్యే పరిస్థితి నెలకొందని రైతుల ఆవేదన

నవ తెలంగాణ-ఆత్మకూర్(ఎస్)



ఎన్నో ఆశలతో యాసంగిలో వరి సాగు చేపట్టిన రైతులకు పంట చివరి దశలో ఆందోళన తప్పడం లేదు. ఎండలు మొదలవడంతో ఒకవైపు చెరువులు ఎండిపోతుండగా మరోవైపు భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. దీంతో బోరు బావిలో నీరు ఎండిపోతుండడంతో వరికి నీరు అందడం లేదు. కాలువల ద్వారా సైతం నీరు అందకపోవడంతో చివరి ఆయకట్టులోని పొలాలు ఎండిపోతున్నాయి. పొలాలు నెర్రలు బారుతున్నాయి. మరో 20 రోజులు నీరు అందితే తమ పొలాలు గట్టెక్కి అవకాశాలు ఉండడంతో నీటి కోసం రైతులు పరితపిస్తున్నారు. మండల వ్యాప్తంగా రైతులు సుమారు 31600 ఎకరాల్లో వరి పొలం సాగు చేశారు. అందులో 60 శాతం (18వేల ఎకరాలు) కాల్వల ద్వారా నీరు వస్తే పారే పొలాలే. వారాబంది పద్ధతిలో కాలువల ద్వారా నీటిని విడుదల చేయడం వల్ల చివరగా ఉన్న పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయి. మిగిలిన 40శాతం వరి పొలాలు బోర్ల కింద సాగు చేస్తున్నారు. కాలువల ద్వారా నీళ్ల రాకపోవడం వల్ల భూగర్భజలాలు అడుగంటి బోర్లు సైతం నీళ్ల లేక మొరాయిస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. వరి పంట చేతికి వచ్చే సమయంలో రైతులకు సాగునీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఎండలు మొదలవడంతో చెరువులు మైదానాలు తలపిస్తున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడంతో బోరు బావులు ఎత్తిపోతున్నాయి.

నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి

ప్రతి ఏడాది ఒక్కో సీజన్లో ఒక్కో సమస్య రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈసారి వర్షాకాలం సీజన్ పంట బాగుంది .కాని పంట చేతికి వచ్చేసరికి సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకొని నష్టపోయమని రైతులు వాపోయారు. ఎన్నో ఆశలతో యాసంగి సాగుచేపట్టగా తీర పంట చేతికి వచ్చే సమయంలో నీళ్ల లేక ఈసారి సైతం నష్టాలు తప్పవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

15 రోజులు ఐతే పంట చేతికి వచ్చేది:ఎల్లుట్ల సైదులు రైతుఏపూర్



నాకు ఉన్న మూడు ఎకరాల భూమి ఉంది. మరో 5 ఎకరాలు కౌలుకు తీసుకొని వరి పంట వేశాను. ఎండలు ముదరడంతో బోర్లు పోయడం లేదు. 3 ఎకరాలు పొలం ఎండి పోయింది. 15 రోజులు ఐతే పంట చేతికి వచ్చేది. ఎకరానికి 20 వేల పెట్టుబడి పెట్టాను. నష్ట పోయినా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్న.

కరువు మండలంగా ప్రకటించాలి: అవిరే అప్పయ్య (రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు)



గత ప్రభుత్వంలో కాల్వల ద్వారా చెరువు లలో నీటిని నింపేది. వీటి ద్వారా భూగర్భ జలాలు నిండుగా వుండి బావులలలో నీరు ఉండి బోర్లు బాగా పోసేది. ఇప్పుడు చెరువు లు నింపక పోవడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో బావులలో బోర్లలో నీళ్ళు లేక పొలాలు ఎండి పోవడంతో రైతులు ఆవేదనకు గురి అవుతున్నారు. కరువు మండలంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి డిమాండ్ చేస్తున్నాం.

ప్రజల ఆరోగ్యం పట్ల దివీస్ అందిస్తున్న సహకారం అభినందనీయం

- జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ చిన్నానాయక్



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రజల ఆరోగ్యం పట్ల దివీస్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని జిల్లా కో ఆర్డినేటర్, ఆరోగ్య అధికారి డాక్టర్ చిన్నానాయక్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం దివీస్ పరిశ్రమ యాజమాన్యం రూ.15,77,450 విలువ చేసే వైద్య పరికరాలను ఆయన ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ అలివేలుకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం దివీస్ తోడ్పాటునందించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం కోసం పరికరాలు ఎంతగానో ఉపయోగపడ్తాయన్నారు. డాక్టర్ అలివేలు మాట్లాడుతూ కరోనా మొదటి దశ నుంచి ఇప్పటి వరకు దివీస్ పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివీస్ లైజన్ అధికారి బి.కిశోర్‌కుమార్, డాక్టర్ దేవేందర్, డాక్టర్ సతీశ్, నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, దివీస్ అధికారులు గోపి, వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

14 నుండి 20 వరకు డీవైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర.

- డీసీపీ చేతుల మీదుగా సైకిల్‌యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి



హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో యదేచ్ఛగా డ్రగ్స్, గంజాయి, ఆన్లైన్ బెట్టింగ్ విపరీతంగా సాగుతుందని 17 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలలో వ్ర యువకులు వీటికి బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని డీసీపీ అక్షయ్ యాదవ్ ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం డీసీపీ కార్యాలయంలోయాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి వద్దు -మన ఆరోగ్యం ముద్దు, ఆన్‌లైన్ బెట్టింగులు వద్దు-మన కుటుంబం ముద్దు అనే నినాదంతో 250 కిలోమీటర్లు 55 గ్రామాలు కలుపుకొని యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. యువతలో చైతన్యం తీసుకోవాలని డివైఎఫ్ఐ చేస్తున్న కృషిని అభినందించారు. యువత విద్య క్రీడా ,సామాజిక సేవ దృక్పథం కలిగి ఉండాలన్నారు. దురాలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రం, జిల్లాలో రోజురోజుకు డ్రగ్స్, గంజాయి ఆన్‌లైన్ బెట్టింగ్ పెరిగిపోతుంది తప్ప ఎక్కడ కూడా ప్రభుత్వాల నుండి దీర్ఘకాలిక నివారణాచర్యలు చేపట్టడం లేదన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, ఎండి సలీం, నాయకులు నరేష్, చాణిక్య పాల్గొన్నారు.

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 5న మెగా జాబ్ మేళా

- ఎస్పీ శరత్ చంద్ర పవార్

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీకు శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ఈ యొక్క అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనే వారికి అర్హతలు. వెల్లడించారు. పదవ తరగతి/ఇంటర్/డిప్లమా/ఫార్మసీ/డిగ్రీ/ ఇంజనీరింగ్/పీజీ స్థాయి విద్యార్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలి. ఇట్టి జాబ్ మేళా లో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. . జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడును అని. పేర్కొన్నారు నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని. ఈ యొక్క అద్భుత అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్

నవ తెలంగాణా -క్లాక్ టవర్



రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎన్నికల ఇచ్చిన కనీస వేతన వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా బ్యాంక్ అకౌంట్ లోనే కార్మిక ఖాతాలో పెండింగ్ వేతనాలు వెంటనే జమ చేయాలని చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం పొన్న అంజయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందర మేం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు అమలు చేస్తాం అర్హత కలిగిన వాళ్ళను పర్మినెంట్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అవి అమలు చేయకపోగా నెలలు తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంటున్నాయని విమర్శించారు.పెరిగిన ధరలతో చాలీచాలని వేతనాలతో అవి సకాలంలో రాక గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజాపాలనలో పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించాలని అర్హత కలిగిన వాళ్లను పర్మినెంట్ చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, పిఎఫ్,ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారం కోసం ఈనెల 7న ఎంపీడీవో ఆఫీసుల ముందు,16న కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ఏప్రిల్ 19 తర్వాత ఎప్పుడైనా నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతపాక వినోద్ కుమార్, జిల్లా నాయకులు, తిరిగి ఎల్లేష్, గండమల్ల ఆశీర్వాదం,పి సర్వయ్య,ఎండి జహీర్, కోటయ్య,కె నరసయ్య,కె మంగారెడ్డి,పాలడుగు చంద్రయ్య, ఎర్ర అరుణ, లింగయ్య రాము నరసింహ, ఎల్లయ్య పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవ తెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఏప్రిల్ 5 న బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకోని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ జయంతిల సందర్భంగా పారిశుధ్యం,డెకరేషన్ ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం ఏర్పాట్లపై వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా రిజిస్టర్డ్ సంఘం నుండి ఒకరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, డివిజన్ వారిగా ఉత్సవాలు నిర్వహించాలని, మర్రి గూడ జంక్షన్ కు అంబేద్కర్ జంక్షన్ గా నామకరణం చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ విగ్రహానికి దండలు వేసేందుకు ఇబ్బంది ఉందని,ఆ సమస్య తొలగించాలని, అంబేద్కర్ కల్చరల్ భవనాన్ని బాగు చేయాలని,ఉత్సవాలకు హాజరయ్యే విద్యార్థులకు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, టెంట్ వెయ్యాలని, రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను పునరుద్ధరించాలని, జయంతిలతోపాటు, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి రమేష్, జడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి సి ఓ పత్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే



దామరచర్ల :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేని కారణంగా బియ్యం తప్పు దారి పట్టించి, కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నట్లు చెప్పారు. ఫలితంగా ప్రభుత్వ ధనం వృథా అయ్యేయని చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించిందని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందని అన్నారు.ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..అనంతరం నూతనగా ఎన్నికైన ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ను సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ ,గాలం వెంకన్న ,మాజీ సర్పంచ్ ఎల్వి సత్యనారాయణ ,తహశీల్దార్ జవాహర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని మునీరాబాద్ గ్రామానికి చెందిన తొంట సత్యనారాయణ బుధవారం కీసర సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడి తీవ్ర గాయాలు కావడంతో రాఘవేంద్ర హాస్పిటల్ చికిత్స పొందుతున్న సత్యనారాయణను, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు పరామర్శించారు.మరింత మెరుగైన చికిత్స కొరకు డాక్టర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్మల సుధీర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ గుదేబాల నరసింహ,మండల అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్ ,మాజీ ఎంపీటీ మచ్చ శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ ,గొడుగు చంద్రమౌళి ,బోనంకూర మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయంకోసం ఉద్యమిద్దాం



నవ తెలంగాణా -క్లాక్ టవర్

సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ఉద్యమిద్దామని చేతివృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలో వృత్తి దారుల భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి.భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేజీకేఎస్‌జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న మాట్లాడుతూ పాపన్న గురించి నేటి తరానికి చెప్పడం తో పాటు కష్ట జీవుల తరపున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున , సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వాజిల్లా సహాయ కార్యదర్శి కొండ అనురాధ ,జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్,సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ ,కుడుతాల భూపాల్, శివ ,నరసింహ, అంజయ్య ,లక్ష్మమ్మ పాల్గొన్నారు.

గ్రామాల్లోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సీపీఐ ఎం జిల్లా కార్యదర్శివర్గ వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

నవతెలంగాణ-మోటకొండూరు




గ్రామాల్లో నెలకొన్న పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలని, మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.డిప్యూటీ తహసీల్దార్ వేములపల్లి జయలక్ష్మీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటకొండూరు మండలం ఏర్పడి 9 ఏండ్లవుతున్నప్పటికీ మండలాల పునర్విభజన వల్ల పాలనా వికేంద్రీకరణ జరిగి అభివృద్ధిలో సమతుల్యం వేగవంతమైనా మార్పు వస్తుందని ప్రజలు ఆశించారని కానీ చిత్తశుద్ధి లేని పాలకుల లోపం వల్ల ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడం పాలకుల వైఫల్యాలు మూలంగా జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన అండర్‌డ్రయినేజీ, సీసీరోడ్లు, మంచినీటి సమస్యలు,బీటీరోడ్ల సమస్యలు, లింకురోడ్ల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.మండల కేంద్రంలోప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు కొల్లూరి సుధాకర్,ఖాళీయా, యాదయ్య, బెల్లంకొండ లక్ష్మి, కొల్లూరి రమేష్, గంజి సంతోష, ఉండాడి బాలనరసమ్మ,కొల్లూరి శ్రీహరి, మల్లసత్తమ్మ, గణేష్,కొల్లూరునాగరాజు,బైరపాక సర్వేయ్యనాయక్, శంకర్,బోగారం చంద్రమ్మ,కుర్రకంటి నరసమ్మ అంగడి రాములు, అండాలు, కళమ్మ ,యమునా, అనసూయ, హేమలత,మంగళపల్లి, చంద్రకళ,ఆసం చంద్రకళ, సంపూర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ టి లక్ష్మీ నారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రస్తుత సమాజంలో అందరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ టి లక్ష్మీ నారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ నర్సింహా ఆదేశాల మేరకు సైబర్ అవగాహన దివాస్ సందర్భంగా బుధవారం స్థానిక జెడ్పీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై ఆయన అవగాహన కల్పించారు. ప్రస్తుతం జరుగుతున్న బెట్టింగ్ యాప్స్ స్కాం, ఇంపర్సోనేషన్, ఫేక్ ఐపిఎల్ టికెట్ బుకింగ్ వంటి సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. జిల్లా పోలీస్ వారు అందరూ సైబర్ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా సైబర్ నేరాలకు గురి కాకుండా ముందుగానే గుర్తించాలని, వాట్సాప్ లో వచ్చిన ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోకూడదని, లోన్ యాప్స్ లో లోన్ తీసుకోకూడదని పేర్కొన్నారు. అదేవిధంగా క్రెడిట్ కార్డు మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి నేరాల గురించి ఆయన అవగాహన కల్పించారు . సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా cybercrime.gov.in ని సంప్రదించాలని, పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. టౌన్ ఎస్ఐ వి ప్రవీణ్ మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వాడకంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఎడల సైబర్ క్రైమ్ మోసాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

నవతెలంగాణ -వేములపల్లి

రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై డి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం మండలంలోని బుగ్గపై గూడెం, శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల పరిధిలోని అద్దంకి నార్కెట్పల్లి రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ పై రోడ్డు భద్రత కమిటీతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నమన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించామన్నారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వలన ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రోడ్డు వెంట ఉన్న గ్రామ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పిస్తున్నామని, వాహనదారులు ప్రజలు ప్రమాదాలను బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలన్నారు.

సీతారమచంద్ర స్వామి ఆలయ చైర్మెన్‌గా శాగం నాగిరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్



మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామిఆలయాల పాలక మండలి బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మొదట వారందరూ సీతా రామ చంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.తదుపరి గుడిచైర్మెన్ గా శాగం నాగిరెడ్డి, పాలక మండలి సభ్యులుగా చిక్కం సోమిరెడ్డి ,నల్లబోతు సైదులు ,అనుముల సాలయ్య ,పిట్టల చంద్రమ్మ ,ఎక్స్ అఫిషియో సభ్యుడిగా మురళీధరాచార్యులను దేవాదాయ, ధర్మాదాయ శాఖ పరిశీలకులు ఏడుకొండలు ప్రమాణస్వీకారం చేయించారు.సభ్యులందరికీ ఆలయ ఈవో వెంకట నారాయణ సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందించారు.భక్తుల మన్ననలు పొందాలి : ఎమ్మెల్యే జయవీర్ భక్తులకు సౌకర్యాల కల్పనలో చిత్తశుద్ధితో వ్యవహరించి, భక్తుల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే నూతన పాలకమండలి సభ్యులకు సూచించారు.ఈకార్యక్రమంలో మాజీ వైస్ జడ్పీటీసీ కర్ణాటి లింగారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి , మాజీ ఎంపిపి భగవాన్ నాయక్ ,కాంసాని సాంబశివారెడ్డి , నాగెండ్ల కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న వర్థంతి

నవతెలంగాణ-మర్రిగూడ



అణగారిన వర్గాల విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.పలువురు మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి విప్లవ జోహార్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు పందుల రాములు గౌడ్,మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్,చెరుకు శ్రీరామ్ గౌడ్,గౌడ సంఘాల నాయకులు,బహుజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవం

నవ తెలంగాణా -క్లాక్ టవర్



నల్గొండ జిల్లా కేంద్రంలోని తులసి నగర్ కాలనీలో ఆర్డిఓ అశోక్ రెడ్డి 31వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి మాట్లాడారు సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం అని చరిత్రలో నిలిచిపోతుందని దేశంలో ఇదొక చారిత్రక నిర్ణయం అని తెలిపారు మండలంలో మొత్తం రేషన్ షాపులు సంఖ్య 82 లబ్ధిదారుల సంఖ్య 1,51687 ఉన్నారు కావున వీరందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ నవీన్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నాగరాజ్, గోలి జోగులు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు

శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు సభ

నవతెలంగాణ - చండూరు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చండూర్ ఎన్ఎస్ఎస్ వాలంటరీలు మండలంలోని కస్తాల గ్రామంలో 7 వ రోజు ప్రైమరీ స్కూల్ ఆవరణలోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ విద్యార విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవా, తత్పరత అలవరుచుకోవాలని అలాంటి అప్పుడే విద్యార్థులు భవిషత్తు లో అభివృద్ధి రంగంలో ఉంటారని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధాన చేశారు.ఈ కార్యాక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు,కస్తాల సెక్రెటరీ సందీప్, స్పెషల్ ఆఫీసర్ నరసింహ, వాలెంటర్లు పాల్గొన్నారు.

5 న పోలీస్ వారి మెగా జాబ్ మేళా

-నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ఐ వీరబాబు

నవతెలంగాణ-పెద్దవూర

జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం నల్గొండ జిల్లాలో పోలీసు వారి జాబ్ మేళా ఈనెల 5న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నల్గొండ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించబడుతుందని మండల నిరుద్యోగులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ వీరబాబు బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ జాబ్ మేళాకు 10 పాసైన ,ఆ పై చదువులు చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. గ్రామ పోలీస్ వారికి,లేదా పెద్దవూర ఎస్సై కి, పెదవుర పోలీస్ స్టేషన్లో మీ వివరాలు నమోదు చేసుకోగలరని తెలిపారు.100 కంపెనీ లలో 2500 ఖాళీలు కనీస వేతనం 13000 ల వరకు ఉంటుందని తెలిపారు. రెస్యూమ్ 10 కాపీలతో హాజరు కావాలని,ఎటువంటి ఎంట్రీ ఫీజులేదని,నేరుగా ఇంటర్వ్యూలు అదే రోజు ఎంపిక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. 10వ తరగతి నుండి డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, బీటెక్ వరకు అన్ని అర్హతలకు అవకాశాలు ఫార్మా, ఐటీ, హెల్త్కేర్, రిటైల్, బ్యాంకింగ్ మరియు ఇతర రంగాల్లో ఉద్యోగాలు మీ భవిష్యత్తు మొదలు ఇక్కడే! ఆరంభం మవుతుందని తెలిపారు.ఈ అద్భుత అవకాశాన్ని మండల నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మెగా జాబ్ మేళా: ఎస్సై క్రాంతి కుమార్

నార్కట్ పల్లి : నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ (ఎస్పీ శరత్ చంద్ర పవార్) వారి ఆధ్వర్యంలో ఏప్రిల్ 5వ తేదీన (శనివారం)జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు యువతేజం-మెగా జాబ్ మేళా పేరుతో వందకు పైగా కంపెనీలలో 2500లకు పైగా ఖాళీలతో 13,000 కనీస వేతనంతో పీజీ,డిగ్రీ,ఇంజనీరింగ్, ఫార్మసీ,ఇంటర్,పదవ తరగతి/మరియు డిప్లమా అర్హత గల 18 నుండి 35 సంవత్సరాలు నిండిన అభ్యర్థుల వరకు ఉద్యోగ అవకాశాలను పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ (హెడ్ క్వార్టర్స్) నల్లగొండ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏర్పాటు చేసినట్లు వివరాలకు డి.క్రాంతి కుమార్ ఎస్ఐ నార్కట్ పల్లి 8712670186, టి.అఖిల్ కుమార్ విలేజ్ పోలీస్ ఆఫీసర్ 96406 88942 నంబర్లపై సంప్రదించాల్సిందిగా స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.

చివరి బస్తా వరకు కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వానిదే

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవ తెలంగాణ -నకిరేకల్



రైతు పండించిన చివరి బస్తా వరకు కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై నియోజకవర్గ పరిధిలోని తహసిల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి బస్తాకు కనీస మద్దతు ధర చెల్లించే కొనుగోలు చేసే బాధ్యతను తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. మిల్లర్లు రైతులకు ఇబ్బందులు కలగకుండా తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు. కనీస మద్దతు ధర వ్యవహారంలో అవకతవకలకు పాల్పడితే సహించమని హెచ్చరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయం లోఎక్కడా పొరపాటు లేకుండా రైతుకు అండగా నిలబడుతామన్నారు. రైతుని రాజు చేయడమే లక్ష్యంగా మేమంతా పని చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు టార్పాలిన్లు, గోతాలు అందుబాటులో ఉంచి ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కేతపల్లి

మండలంలోని కొర్లపాడు గ్రామానికి చెందిన అనుముల దేవాన్ష్ (7 సంవత్సరాలు) రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మరణించగా బుధవారం అతని మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు .తీవ్రంగా గాయపడిన దేవాన్ష్ తండ్రి అనుముల ప్రవీణ్ (ఎం ఆర్ కానిస్టేబుల్) ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కొర్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బయ్యా అంజయ్య యాదవ్, బీరోలు ఉపేందర్ రెడ్డి, సతీష్, రాజశేఖర్, మహేష్, యూసుఫ్ ఉన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

నవతెలంగాణ - చండూరు

చండూరు మున్సిపల్ పట్టణం లోని నాలుగో వార్డు , జంగాల కాలనీలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎస్డిఎఫ్ నిధుల నుండి సీసీ రోడ్డు మంజూరు చేయడంతో బుధవారం కాంగ్రెస్ నాయకులు బుధశారం సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ వైస్ చైర్మెన్ తోటి సుజాత వెంకటేష్ యాదవ్, నల్గొండ ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు ,మాజీ సర్పంచులు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కారింగు రామ్మూర్తి , ఇ రిగి వెంకటేశం బెల్లంకొండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ డాక్టర్ సంజయ్ బాధ్యతలు స్వీకరణ

నవ తెలంగాణ -త్రిపురారం



త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గా విధులు స్వీకరించిన మాలోతు సంజయ్ బుధవారం విదుల్లో చేరారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ రామావత్ శంకర్ పై చదువుల కోసం వెళ్లడంతో వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాలోతు సంజయ్ జిల్లా వైద్యశాఖ అధికారి ఆదేశాల మేరకు డిప్యూటేషన్ పై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు.ఇక్కడ విధుల్లో చేరిన వైద్యునికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

దొడ్డి కొమురయ్య జయంతిని జయప్రదం చేయండి

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

నేడు తెలంగాణ సాయుద పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 98వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా నల్గొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు ఐటి హబ్ వద్ద గల ఆయన విగ్రహం వద్ద నిర్వహించే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజాప్రతినిదులు,జిల్లా అధికారులు నిర్వహించే ఉత్సవానికి జిల్లా, ఉమ్మడి మండల యాదవ నాయకులు,బీ.సీ,విద్యార్థి, ఉద్యోగ,అసంగటిత సంఘాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోరాట యోధునికి ఘనమైన నివాళులు అర్పించాలని కోరారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

వేసవిలో ప్రయాణికుల,ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు మానవతా దృక్పథంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని,వాటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి అన్నారు.బుదవారం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద వడ్లపల్లి మాధవరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్యనాయక్, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు నెర్మటి సతీష్ రెడ్డి,మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుశలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లపల్లి మాధవరెడ్డి,వడ్లపల్లి భాస్కర్ రెడ్డి, మాజీ ఎక్స్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ అక్బర్, షేక్ నిరంజన్, శేఖర్ రెడ్డి, షేక్ రహీం,వెల్దండ బాబు రెడ్డి,బొల్లు సత్యనారాయణ,కందుల మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలోని చౌరస్తా లో గట్టుప్పల మండల యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రం నీ మాజీ చండూర్ జడ్పీటీసీ సభ్యులు కర్నాటి వెంకటేశం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో చండూర్ మాజీ ఎంపీపీ సభ్యులు అవ్వారి గీత శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ సభ్యులు చెరుపల్లి భాస్కర్ , ప్రముఖ పరిశ్రామికవేత్త ఇడం శ్రీనివాస్ ,గట్టుప్పల మండల ఎస్సై గుత్తా వెంకటరెడ్డి , పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు పున్న కిషోర్ ,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తిరందాసు రాములు, కార్యవర్గ సభ్యులు చెరుపల్లి సత్తయ్య , శివాలయం దేవస్థానం అధ్యక్షులు మాధగాని సత్తయ్య,కార్యదర్శి గంజి కృష్ణయ్య ,పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు కర్నాటి వెంకటేశం, నారని జగన్, సహాయ కార్యదర్శి ఏలే శివశంకర్, కార్యవర్గ సభ్యులు అందే రాము , పున్న చంద్రశేఖర్ , తిరందాసు ఆనంద్‌పాల్గొన్నారు.

త్రిపురారం : బుధవారం మండల కేంద్రంలోని ఎన్ఎస్పి క్యాంపు ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీడీవో విజయ కుమారి తాసిల్దార్ గాజుల ప్రమీల ప్రారంభించారు. మండలానికి వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించినట్టు వారు తెలిపారు కార్యక్రమంలో సూపర్డెంట్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్ జూనియర్ అసిస్టెంట్ మహేష్ త్రిపురారం పంచాయతీ కార్యదర్శి కోడి రెక్క రాజేంద్ర కుమార్ తో పాటు తాసిల్దార్,ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

14 వరకు రాజీవ్ యువవికాసం దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ- చండూరు

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు ఏప్రిల్ 14 వరకు పొడిగించినట్లు ఎంపీడీవో బండారి యాదగిరి తెలిపారు.బుధవారం మన విలేకరులతో మాట్లాడారు రాజీవ్ యువ వికాసం 2025 సంవత్సరం కోసంఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు సంవత్సరానికి 1.50 లక్షల ఆదాయం లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు ఉన్నవారు ఆదాయం సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదని పేర్కొన్నారు. వ్యవసాయేతర పథకములకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరముల లోపు వయస్సు, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరముల వయస్సు గలవారు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులని తెలిపారు. రూ.50 వేల లోపు రుణం తీసుకున్నవారికి 100 శాతం రాయితీ, రూ. లక్ష లోపు రుణం తీసుకున్న వారికి 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణంరూ. లక్ష నుండి 2 లక్షల లోపు రుణం తీసుకున్నవారికి 80 శాతం రాయితీ 20శాతంబ్యాంకు రుణం, రూ. 2 లక్షల నుండి 4 లక్షల రుణం తీసుకున్న వరికి 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణం ఉంటుందని తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ - చండూరు



మండలం లోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన భూతరాజు ఇస్తారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కు రూ.17,500 చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ ,కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు కాసాల పాండురంగారెడ్డి, కట్కూరి రంగారెడ్డి,ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



సన్నబియ్యం పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 14వ వార్డులో బుధవారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయసతీశ్‌గౌడ్ లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్కాల రవిగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, వర్కాల సత్తమ్మ సువర్ణ, మహిళలు పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : చౌటుప్పల్ మండలం రెడ్డిబాయి గ్రామంలోని దుకాణంలో సన్నబియాన్ని లబ్దిదారులకు కాంగ్రెస్ నాయకులు బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయలు అందుబాటులో ఉంచాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి పట్టణ రైతు బజారు షాప్ వల్ల బయటి నుండి రైతు బజార్‌లో కూరగాయలు వచ్చేందుకు గిట్టు బాటు ధర కల్పించాలని డీఎంఒ సబితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాట నాగరాజు మాట్లాడుతూ భువనగిరి పట్టణ రైతు బజార్‌లో కూరగాయలు అమ్మి కొంటున్న దుకాణదారులం తమరితో గత పది, పదిహేను రోజుల నుండి రైతు బజార్లో కొన్ని రకాల కూరగాయలనగా ఆలుగడ్డ, క్యారెట్, బీట్ రూట్, గోకర, చిక్కుడు, బీన్స్, చామగడ్డ, దొండకాయ, బీరకాయ వంటి కూరగాయాలు రైతుబజార్‌కు రావడం లేదన్నారు.ఈ కూరగాయలు కావాలని వినియోగదారులు కోరుతున్నారన్నారు.బయట నుండి వచ్చే కూరగాయలకు గిట్టుబాటు ధరకు అంగీకరించి వినియోగదారులకు అన్ని రకాల కూరగాయలు దొరికేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మహాలక్ష్మి వీరశం, శ్రీను, డి.హరి, వి.శ్రీకాంత్, వి.బాలరాజు, కర్ణాకర్, ,వెంకటేశ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామంలో కంకల వెంకయ్య-లింగమ్మ ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ గుర్రం కొండల్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా చలివేంద్రం నిర్వాహకుడు బీరయ్యను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కంది లక్ష్మారెడ్డి, గంజికృష్ణ, కంది భూపాల్ రెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, పన్నాల ప్రతాప్‌రెడ్డి, సురకంటి రవీందర్‌రెడ్డి, శ్రీశైలం,మల్లారెడ్డి,గణేష్, శ్రీకాంత్,రవికాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇండియన్ ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఇండియన్ ఆర్మీలో నియామకం కోసం ఔత్సాహిక అభ్యర్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మరియు అప్లికేషన్ ద్వారా తమ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన అధికారి/అధికారిణి పి.సాహితి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీల వారీగా అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ కు 10 వ తరగతి పాస్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ (8వ తరగతి పాస్) ఉత్తీర్ణత కలిగి ఉండాలని, అభ్యర్థులు వారి అర్హత ఆధారంగా ఏవైనా రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఐటీఐ, డిప్లమా,ఎన్‌సీసీ అర్హత పొందిన అభ్యర్థులకు బోనస్ మార్కులు ఉంటాయని, 13 భాషలలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఆన్‌లైన్‌లో విధానంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు www.joinindianarmy.nic. ద్వారా ఏప్రిల్ 10 వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.ఆన్‌లైన్ తదుపరి అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత సైట్ నుండి అడ్మిట్ కార్డు పొందవచ్చునని, అప్డేట్స్ కొరకు వెబ్‌సైట్, అభ్యర్థులు ఈమెయిల్ ఐడీని పరిశీలించుకోవాలని పేర్కొన్నారు. సూచనల కోసం సికింద్రాబాద్‌లోని రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ 040-27740205లో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఏప్రిల్ 2 భువనగిరి 108 కార్యాలయంలో అంతర్జాతీయ ఇఎంటీ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు 108 సిబ్బంది మాట్లాడుతూ 108 అంబులెన్స్‌లో పనిచేసే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈఎంటి దినోత్సవాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని ఈఎంటీలకు ఒక గుర్తింపుగా గుర్తింపు రోజుగా జరపడం సంతోషకరమని ఉందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడడం లైఫ్ సేవింగ్ ఎంతో తృప్తి దయకరంగా ఉందని అన్నారు. 108 సిబ్బంది భువనగిరి, ఆలేరు, వలిగొండ, తుర్కపల్లి యాదగిరిగుట్ట సిబ్బంది అందరూ కలిసి యాదాద్రి జిల్లా 108 ఇన్‌చార్జి మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటీ విశ్వం, వెంకటేష్,దినేష్ రోజా శశికిరణ్ పైలెట్లు వెంకటేష్,హీరోలాల్,చిన్న కుమార్, నరేష్ సమీరుద్దీన్, బీరకాయల మహేష్ బాలకృష్ణ పాల్గొన్నారు.

అన్నెం అంజిరెడ్డికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కోదాడటౌన్ : మండల పరిధిలోని రామ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కిందపడి కాలుకి దెబ్బతాకడం, మరియు మాజీ మండల కోఅప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు వెన్నుముఖ సంబంధిత సమస్యతో భాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారిని పరామర్శించారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో అకారణంగా కాలం చేసిన కాకునూరి వెంకట్ రెడ్డి, మేళ్లచెర్వు భద్రమ్మ, పోయిల రమాదేవిల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, మండల నాయకులు ముత్తవరపు రమేష్,గంటా శ్రీనివాస్ రావు, దొంగల లక్ష్మి నారాయణ, శెట్టి సురేష్ నాయుడు, పొట్టా కిరణ్, అన్నెం వెంకట్ రెడ్డి, జిల్లా బోసుబాబు, పోశం పూర్ణయ్య, వట్టెం వెంకటేశ్వర్లు, పోశం కొండలు, గడ్డం వేణు, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

నవతెలంగాణ- నాగార్జునసాగర్

మార్చి 21 నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి. చివరి పరీక్ష వ్రాసిన అనంతరం విద్యార్థులు ఆనందంతో వీడ్కోలు చెప్పుకుంటూ వెనుతిరి గారు. మొత్తం 317 మంది విద్యార్థులకు గాను స్థానిక నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటుచేయగా అందులో స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 117 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసారు. రెండు పరీక్షా కేంద్రాలలో కలిపి పూర్తి స్థాయిలో 317 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సైన్స్ పేపరు మినహా మిగతా పరీక్షలన్నీ ఉదయం 9.30 నిముషాలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు కొనసాగింది. సజావుగా పరీక్షలు నిర్వహించామని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

సర్వాయి పాపన్న వర్ధంతి







నవతెలంగాణ -కట్టంగూర్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంఘం ఐక్యవేదిక అధ్యక్షుడు యర్కల సత్తయ్య గౌడ్, నాయకులు పెద్ది బాల నర్సింహ్మా గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, పోగుల నర్సింహ్మా గౌడ్, మేడి ఈద్దయ్య, రెడ్డిపల్లి మనోహర్, రాసకొండ యాదయ్య గౌడ్, యర్కల లక్ష్మీనారాయణ గౌడ్, యర్కల మల్లేష్ గౌడ్, అంతటి శ్రీను గౌడ్, అయితగోని సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చౌగోని జనార్ధన్ గౌడ్, కొంపల్లి లక్ష్మయ్య గౌడ్, యర్కల అంజయ్య గౌడ్, పోగుల రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న315వ వర్ధంతి సందర్భంగా పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు మోగుదాల వెంకటేశం, అంజయ్య, నరసింహ, సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, యాదయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ : ప్రతి ఒక్కరూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కల్లుగీత కార్మిక సంఘం సమన్వయ కమిటీ రాష్ట్ర నాయకులు , కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని జంగయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు అనంతుల పెద్ద జంగయ్య గౌడ్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్లో , అలంపల్లి నరసింహ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అలంపల్లి నరసింహ కాంప్లెక్స్ యజమాని, అలంపల్లి శేఖర్, గండు వెంకటయ్య గౌడ్, అనంతల రామకృష్ణ గౌడ్, బీసీ సంఘం డివిజన్ అధ్యక్షులు చిక్కొండ సాయిరాం,, ముద్దం శేఖర్ గౌడ్, యాచారం యాదయ్య గౌడ్, కిరణ్ కుమార్, గజ్జ నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు ఈనెల 3,4 తేదీలలో జిల్లా స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకుజిల్లా విద్యాశాఖాధికారి కే సత్యనారాయణ బుదవారం ఓక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. 2024 విద్యా సంవత్సరంలో జిల్లాలో భారీగా ఉపాధ్యాయుల పదోన్నతి జరిగిందన్నారు.. వివిధ సబ్జెక్టులలో మొత్తం 521 మంది టీచర్లకు శిక్షణ ఇవ్వనున్నారు. భువనగిరి పట్టణంలోని ఐదు పాఠశాలల్లో శిక్షణా కేంద్రాలను విద్యాశాఖ ఏర్పాటు చేసిందన్నారు. తెలుగు, హిందీ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బీచ్ మహల్ నందు, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల భాగాయత్ నందు, గణితం మరియు జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల బ్రాహ్మణవాడ నందు, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు మదర్‌థెరిస్సా హైస్కూల్ నందు, ఫిజికల్ ఎడ్యుకేషన్,ఇంగ్లీషు ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కాలేజ్ ప్రాంగణం నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు డైట్ నల్గొండ నందు, ఉర్దూ ఉపాధ్యాయులకు టీఎస్ఐఆర్డీ, రాజేంద్రనగర్ హైదరాబాద్ నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడుతుంది. శిక్షణకు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులంతా విధిగా హాజరుకావాలని కోరారు.

ప్రభుత్వ భూముల నివేశస్థలాలకు పట్టాలివ్వాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి

అర్హులైన నిరుపేదలకు నివేశస్థల పట్టాలివ్వాలని, గతంలో పట్టాలు పొందిన వారికి స్థలాలు చూపించాలని కోరుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులకు బోరెడ్డి సంతోష్‌రెడ్డికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడారు. భువనగిరి పట్టణంలో ఇండ్ల స్థలాలు లేని రెండువేల మందికి హుస్నాబాద్ సర్వేనెంబర్ 107లో బొంబాయివెళ్లి పట్టాలు పొందిన వారికి అలాగే హనుమాపురం సర్వేనెంబర్ 28లో 76 ఎకరాలు ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రతి కుటుంబానికి 100 గజాల చొప్పున పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెలాఖరులో కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ఏశాల అశోక్, నాయకులు దాసరి లక్ష్మయ్య, చొప్పరి సత్తయ్య, చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి, షర్ఫుద్దీన్, ఎండి.బాబా, ఎండి.జహంగీర్,నాగపురియాదగిరి, కూరాకులఅబ్బులు, ముడుగుల ఉప్పలయ్య, నజ్మాసుల్తానా, మరిపెల్లిఇందిర, బబ్బూరి అంజమ్మ, కోటశంకర్, మధు పాల్గొన్నారు.

ఆటో కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి

అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న పబ్బ శ్రావణ్ కుమార్‌గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఆదుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా జై భీమ్ ఆటో యూనియన్ డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక ఏరియాస్పత్రి నుండి ప్రిన్స్ చౌరస్తా వద్దకు ఆటో కార్మికులు నిరసన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు అప్పులపాలవుతున్నారని తెలిపారు. ఆటో కార్మికులకు పనులు లేక రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపకపోవడంతో ఆటో ఫైనాన్స్ కట్టలేక వారు మృతి చెందుతున్నారని తెలిపారు. శ్రవణ్‌కుమార్ మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ. జిల్లా అధ్యక్షులు కొమ్ము జగదీష్‌బాబు, జై భీమ్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎలవర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గూడా నర్సింగ్‌రావు, జైభీమ్ స్వర్ణగిరి అధ్యక్షుడు ఎస్‌కె నిజాం, ప్రధానకార్యదర్శి ఎండి మజీద్, ఎస్‌కె.జహంగీర్, యాట మధు,తరాల ఉపేందర్,స్వర్ణగిరి ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మర్రి శివకుమార్, ఉపాధ్యక్షులు బోడ స్వామి,కోశాధికారి ఎడ్ల నరేష్, ఉపాధ్యక్షులు తిరుమణి శివ, సహాయ కార్యదర్శి గోపరాజు గణేష్, ప్రధాన కార్యదర్శి మాటూరి దుర్గ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అభయహస్తం పేరుతో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని అల్లందేవిచెర్వు,పుట్టపాక,మర్రిబాయి తండా గ్రామాల్లో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ప్రజల నుంచి సేకరించిన దరఖాస్తులను కలెక్టర్, తహసీల్దార్‌కు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, సురవిరాజు గౌడ్, జక్కలి రాజుయాదవ్,భాస్కర నరసింహగౌడ్,వంగరి రఘు, సుర్వి సురేష్‌గౌడ్, వంటల గణేష్‌యాదవ్, గోధుమగడ్డజంగారెడ్డి,నెల్లికంటి శ్రీశైలం,నెల్లికంటి నర్సింహా,గజం భద్రయ్య,మెగావత్ చందర్, నాయకులు బండమీది కిరణ్,సుర్వి లింగస్వామి గౌడ్,గోధుమగడ్డ వెంకట్‌రెడ్డి,ఈదుల కిరణ్,ముక్కర్ల లింగస్వామి,అంతటి శివశంకర్,నర్రి నర్సింహా, కోడూరు బీరప్ప, రాజేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణ కేంద్రంలోని స్థానిక చౌరస్తా సెంటర్ , ఆర్టీసీ బస్టాండ్ వద్ద మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సహకారంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు చలివేంద్రం కేంద్రాలను బుధవారం మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఆర్టీసీ డిఎం రమేష్ బాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు, ప్రయాణికులకు, పాదచారులకు దాహర్తి తీరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊటుకూరు వేమన్ రెడ్డి, జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగంధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డు ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకోవద్దు

నవతెలంగాణ-బొమ్మలరామారం

తెలంగాణ వచ్చిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం ఉన్నవాళ్లు కొత్తగా కుల ధ్రువీకరణ పత్రం కొరకు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రేషన్ కార్డు ఉన్నవాళ్లు తెలంగాణ వచ్చిన తర్వాత తీసుకున్న కులధ్రువీకరణ పత్రం ఉన్నవాళ్లు కొత్తగా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

సన్న బియ్యం పంపిణీతో ఆర్థిక భారం తగ్గుతుంది

- ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి

నవ తెలంగాణ -త్రిపురారం

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ నిర్ణయం తో పేదలకు ఆర్థిక భారం తగ్గనుంది అని ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని నీలాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఘంటారావు క్యాంప్ లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని లినాగర్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ సందర్భంగా సామాన్య పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, ఎంపిడిఓ విజయ కుమారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుచ్చి రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోపగోని మాధవి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు బిట్టు రవి, జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జానయ్య,మాజీ ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

నవ తెలంగాణ-కోదాడ టౌన్

కోదాడ పట్టణంలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఎంఈఓ సలీం షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను 2339 మంది హాజరైనట్లు కేవలం నలుగురే గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్లవారీగా తేజ స్కూల్ 153 మందికి 153 మంది హాజరు, బాలుర ఉన్నత పాఠశాల 234 మందికి 234 మంది హాజరు, శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీ 198 మంది కి 198 మంది సైదయ్య స్కూల్ 231 మందికి 230 మంది, సిటీ సెంట్రల్ 227 మందికి 227, కే టి ఎస్ 240 మందికి 240 మంది, సీసీ రెడ్డి 239 మందికి 239 మంది, ఎస్ఆర్ఎం స్కూల్ 167 మందికి 166 మంది జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ 239 మందికి 238 మంది శ్రీ వైష్ణవి స్కూల్ 240 మందికి 240 మంది ఎస్ఆర్ ప్రైమ్‌లో 175 కు 174 మంది హాజరైనట్లు తెలిపారు. మొత్తం మీద 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు.



ఆత్మకూరు ఎస్: నేటితో పదవ తరగతి పరీక్షలు ముగిశాయి. మార్చి 21 నుండి జరిగిన ఎస్-ఎస్‌సి పరీక్షలు బుధవారంతో పూర్తి అయ్యాయి. మండలంలో మొత్తం 15 పాఠశాలల నుండి 399 మంది విద్యార్థులు పరీక్షలు రాసారు. 3 పరీక్షా కేంద్రాలలో 25 మంది ఇన్విజిలేటర్ లు, ముగ్గురు సిఎస్ లు, ముగ్గురు డీఓ లు విధులు నిర్వహించారు.

రాత్రి వేళ చేపల వేట

నవతెలంగాణ-మోతె

రాత్రివేళ చేపలవేట జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడని మండల పరిధిలోని రాఘవపురం రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామ ప్రజలు మొత్తుకుంటున్నారు. రాఘవపురం గ్రామంలో 22 ఎకరాల చుట్టుగుంట చెరువు ఉంది ఆ చెరువులో జలమట్టం తగ్గుతున్న ముదిరాజులు చేపలు పట్టకుండా అశ్రద్ధ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించే రేటుకు ప్రజల పోషకాహారానికి చేపలు పట్టి ప్రజలకు అమ్ముకొని జీవించే హక్కు ముదిరాజులకు ప్రభుత్వంఇచ్చిన పట్టించుకోవటం లేదని చేపలు రాత్రివేళ మాయమవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా చేపలు పట్టి ప్రజలకు ఇవ్వాలని లేనిపక్షంలో ప్రజలకు లభించవని చెబుతున్నారు.

స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఢిల్లీలోని జంతర్మంతర్ దగ్గర బుధవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న ఆధ్వర్యంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని బీసీల పోరుగర్జన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. ఈ పోరుగర్జన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులతో పాటు దేశంలోని తమిళనాడు, కర్ణాటక, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొని బీసీ బిల్లులను అమలుపరచాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. బీసీల పోరు గర్జన కార్యక్రమంలో వంగరి బ్రహ్మం, కాసాని శ్యామ్ యాదవ్, సుంకరి కిరణ్, రమేష్, ప్రకాష్, గుండ గాని వేణు గౌడ్, నవీన్ గౌడ్, నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

'హెచ్‌సీయూ దామగుండం అడవులను పరిరక్షించాలి'

నవ తెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో కూడుకున్న కంచ గచ్చిబౌలి అడవులను విధ్వంసం చేయకుండా పర్యావరణ పరిరక్షణకు పూనుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. హెచ్‌సియూ భూములు ప్రైవేట్ వ్యక్తుల పరం కాకుండా కాపాడిన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామని అది ప్రభుత్వ బాధ్యత ఒక బిల్లి రావు మాత్రమే కాదని మైహోమ్ రామేశ్వర్ రావ్ ఇతర నాయకులు చేసిన అన్ని ఆక్రమణల నుండి ప్రభుత్వ బూములను రక్షించాలని ఆయన కోరారు. అడవుల రక్షణ, వన్యప్రాణుల రక్షణ ప్రభుత్వ భూముల రక్షణ గూర్చి మాట్లాడే అర్హత బీజేపీ, బిఆర్ఎస్‌లకు లేదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన భూములను ప్రైవేటు వ్యక్తులకు అమ్మిన భూములను అన్నింటిని వాస్తవాలను నిగ్గుతేల్చి డి మార్కెట్ చేసి రెవెన్యూ రికార్డులను చట్టబద్ధత చేయడం ఒక పని అయితే దానికి ఆనుకొని ఉన్న అడవిని కాపాడుట మరొక పని అని ఈ రెండింటిని రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా చేపట్టాలని పేర్కొన్నారు.

రాజీవ్ యువ వికాస పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



రాజీవ్ యువవికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించినందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లాలోని అందరు మండలపరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయుటకు తగు సూచనలు చేశారు.నిరుద్యోగ ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ ,ఓ బి సి, ఈ బీసీ యువతకు అమలు పరుచబడు రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగాను ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

జిల్లాలో రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు14000 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించామని తెలిపారు.ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు, అలాగే టంటం వేయించాలన్నారు.మంజూరు నంతరం లబ్దిదారులకు దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పనులు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంధ,జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, హౌసింగ్ పీడీ విజయసింగ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీరాములు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

నియోజవర్గ స్థాయి కబడ్డీ పోటీలకు ఏర్పాట్లు పూర్తి

- క్రితిక హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్

మోగుదాల మోగుదాల శంభులింగం

నవతెలంగాణ-మునుగోడు



శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 3 నుండి 5 వరకు మునుగోడు మండలంలోని కొంపెల్లి గ్రామంలో హైదరాబాదులోని దిల్ సుఖ్ నగర్ లోని క్రితిక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ , కొంపెల్లి వాసి మోగుదాల నరసింహగౌడ్ సౌజన్యంతో నిర్వహించే నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని క్రితిక హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ మోగుదాల మోగుదాల శంభు లింగం కోరారు . గత వారం రోజులుగా నిర్వాహకులు క్రీడా గ్రౌండ్ ఏర్పాట్లను , ప్రేక్షకుల సౌకర్యాలను ముమ్మరంగా ఏర్పాట్లను పూర్తి చేశారు . బుధవారం నవ తెలంగాణతో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువత లో దాగి ఉన్న ప్రతిభను చాటుకునేందుకు క్రీడాకారులకు గొప్ప అవకాశమని అన్నారు . క్రీడాకారులు క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచినప్పుడు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి 20 వేలు , ద్వితీయ బహుమతి 10 వేలు అందించనున్నట్లు తెలిపారు .క్రీడలలో ఎంపైర్ నిర్ణయం తుది నిర్ణయం , ఎంపైర్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తే ఆ టీమును క్రాస్ చేపడుతుందని తెలిపారు . క్రీడలలో పాల్గొనాలనుకునే క్రీడాకారులు 750 ఎంట్రీ ఫీజు చెల్లించేందుకు ఆర్గనైజింగ్ కమిటీని సంప్రదించాలని సూచించారు . ఈ గొప్ప అవకాశాన్ని నియోజకవర్గంలోని ప్రతి క్రీడాకారులు సద్వినియోగం చేసుకునేందుకు 99127 70884 నెంబర్ కు ఫోన్ చేసి టీం పేరును నమోదు చేసుకోవాలని కోరారు .

తెలంగాణ జర్నలిస్టు సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13 వ తేదీన సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగే జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు అంజన్న పిలుపునిచ్చారు. బుధవారం అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు బైరాగి మోహన్ మాట్లాడారు.గత ప్రభుత్వం తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్నారు.అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్డ్స్ హెల్త్ కార్డ్స్ ఇంటి స్థలాలు వంటి హామీలను నెరవేర్చలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటివరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాజేందర్ ప్రసాద్ ఉద్యమ కారుల జేఏసీ నాయకులు పెద్ద యాదగిరి బాబన్న శంకర్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

చల్మెడ గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు

- కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు



మండలంలోని చల్మెడ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన వీధిలైట్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ వేంరెడ్డి జితేందర్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి గ్రామంలోని వీధి స్తంభాలకు లైట్లను ఏర్పాటు చేశారు . ఏం రెడ్డి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనేమునుగోడు నియోజవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలన్నదే ఎమ్మెల్యే లక్ష్యం అన్నారు . మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వస్తుందని భయంతో ప్రతిపక్షంలో ఉన్న ఎమ్మెల్యేలు , నాయకులకు వెన్నులో వణుకు పుడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంక చంద్రయ్య , పగిళ్ల శ్రీరాములు , రాజయ్య , గాదెపాక యాదయ్య , పి ప్రభాకర్ , గుండెబోయిన రమేష్ , జి లింగయ్య , రమణారెడ్డి , సూరి బాబు , భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఛత్తీస్‌ఘడ్‌లో ఆదివాసీలపై ఆపరేషన్‌ను నిలిపివేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

చత్తీస్గఢ్‌లో ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 8న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ప్రజా ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆత్మకూరు (ఎస్) మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శీను, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, ఉమా రేణుక, నాగార్జున్ పాల్గొన్నారు.